RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:118 FRIDAY ,OCTOBER 7,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :118 బుధవారం, అక్టోబర్ 7, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ముఖ్యమంత్రి, మంత్రుల నియోజకవర్గాల్లో

# భారీ బహిరంగ సభలు

### కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ కౌంటర్ ప్లాన్

**బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ విమర్శలు**

**కాంగ్రెస్ దూకుడుకు కౌంటర్**

**రాజకీయంగా దీటైన సమాధానమివ్వాలని**

**బహిరంగ సభలు నిర్వహించే అంశంపైచర్చ?**

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ విమర్శలకు దీటుగా బీఆర్ఎస్ కార్యాచరణకు సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యంగా విమర్శలు గుప్పిస్తోంది. సీఎం నిర్వహిస్తున్న సభలకు కౌంటర్‌గా సభలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. కొడంగల్‌లో బహిరంగ సభ నిర్వహించే మిగతా2లో






## కృష్ణా జలాల వినియోగంపై

# దృష్టి పెట్టండి

### ఎక్కువ వాటా సాధించేందుకు ప్రయత్నించండి సీఎం ఆదేశాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :కృష్ణా బేసిన్ పరిధిలో ఇంకా నీటి వినియోగానికి ఎక్కడెక్కడ అవకాశాలు ఉన్నాయో పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మిగిలిన జలాలను వాడుకోవడానికి ఉన్న అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. కృష్ణా జలాల సద్వినియోగంపై దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి మిగతా2లో



# చెన్నై పోర్టులో భారీగా చైనా బాణసంచా పట్టివేత

**రూ.12 కోట్ల విలువైన అక్రమ బాణసంచా స్వాధీనం**

**హైదరాబాద్ డీఆర్ఐ జోనల్ యూనిట్ దర్యాప్తు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి: చెన్నై పోర్టులో అక్రమంగా దిగుమతి చేసిన సుమారు రూ.12 కోట్ల విలువైన చైనా బాణసంచాను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ డీఆర్ఐ జోనల్ యూనిట్‌కు అందిన పక్కా సమాచారంతో అధికారులు చెన్నై పోర్టులోని అనుమానాస్పద కంటైనర్లపై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డిక్లేర్ చేసిన సరుకు వెనుక భారీగా చైనా తయారీ బాణసంచాను మిగతా2లో

## విద్యుత్ వినియోగదారులపై 'ట్రూ-అప్ ఛార్జీల భారం వచ్చే నెల నుంచి

# మరింత పెరగనున్న కరెంట్ బిల్లు

**ట్రూ-అప్ ఛార్జీలు అంటే?**

**ఉత్తర డిస్కంలో 26 నెలలు, దక్షిణ డిస్కంలో 29 నెలలు**

**బిల్లులో ప్రత్యేకంగా చూపాల్సిందే**

తెలంగాణ పత్రిక ప్రతినిధి :రెవెన్యూ లోటును భర్తీ చేసేందుకు ట్రూ-అప్ పేరుతో మొత్తం రూ.7,635.22 కోట్లను వినియోగదారుల నుంచి వసూలు చేసుకునేందుకు డిస్కంలకు ఈఆర్సీ అనుమతినిచ్చింది. ఈ మేరకు డిస్కంలు వినియోగదారుల నుంచి వసూలు చేయనున్నాయి. తెలంగాణలో విద్యుత్ వినియోగదారుల నుంచి రూ.5,420.23 కోట్ల ట్రూ-అప్ ఛార్జీలను వసూలు చేసుకునేందుకు డిస్కంలకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) అనుమతినిచ్చింది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా ఖర్చు చేసిన సొమ్ముకు 2023-24కు సంబంధించి ఏర్పడే రెవెన్యూ లోటును కలిపి ట్రూ-అప్ పేరుతో మొత్తం మిగతా2లో





**హర్మూజ్‌లో వాణిజ్య నౌకపై దాడి**
**11 మంది భారతీయులకు గాయాలు**
**ఖండించిన విదేశాంగశాఖ** 2



## నడిరోడ్డుపైకి వస్తుంది - స్కూటీ డిక్కీ తెరుస్తుంది

### లంచాలు తీసుకోవడంలో మేడమ్ రూటే సెపరేటు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సునీతను రూ. 4 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. ఆమె నగదు చేతికి తీసుకోకుండా స్కూటీలో వేయించుకోవడం ఏసీబీ అధికారులను ఆశ్చర్యపరిచింది. లంచాలు తీసుకోవడంలో ఆ అధికారిణి రూటే సెపరేటు. కార్యాలయం లేదా ఇంట్లో లంచం తీసుకుంటే దొరికిపోతానని ఏకంగా నడిరోడ్డునే తన అక్రమ వసూళ్లకు అడ్డాగా మార్చుకుంది. సైలెంట్‌గా ఓ స్కూటీ వేసుకొని వచ్చి, ఏం ఎరుగని అమాయకురాలిలా యాక్టింగ్ చేస్తూ డిక్కీ తెరవడం, అక్రమ సొమ్మును అందులో వేసుకొని దర్జాగా జారుకోవడం ఆ అధికారిణి తీరు. కానీ ఈసారి ఆమె స్కెచ్ బెడిసికొట్టింది. ఏకంగా రూ.15 లక్షలు డిమాండ్ 2లో



# మోదీ, షా, సీఈసీ

## ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు

### వారు చేసింది దేశద్రోహమే రాహుల్ గాంధీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి :మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు ప్రధాని మోదీ మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 2లో

## రష్యాలో ఆర్మీ ఉద్యోగం పేరుతో 2

# దారుణ మోసం

### సిరిసిల్ల యువకుడు దొమ్మాటి కిషన్ తీవ్ర ఆందోళన..!



## తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న నకిలీ ఏజెంట్లు

# కేంద్రం హెచ్చరికలు బేఖాతరు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి:తెలుగు రాష్ట్రాల్లో నకిలీ ఏజెంట్లు అధికంగా తయారవుతున్నారు. దేశంలోనే అత్యధికంగా ఏపీ నుంచే ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. అధికారికంగా తెలంగాణలో 104 మందికే లైసెన్సులు జారీ చేశారు. అధిక వేతనం, మంచి స్థిరమైన ఉపాధిపై ఆశతో విదేశాలకు మిగతా12లో



# ముఖ్యమంత్రి, మంత్రుల నియోజకవర్గాల్లో భారీ బహిరంగ సభలు!

అధికార కాంగ్రెస్‌కు దీటుగా కార్యాచరణకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఆ పార్టీ ఇప్పటికే విమర్శలు గుప్పిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న సభలకు కౌంటర్‌గా కొడంగల్‌లో బహిరంగ సభ నిర్వహించాలన్న ఆలోచనలో గులాబీ పార్టీ ఉంది. అనంతరం మంత్రుల నియోజకవర్గాల్లో సభలు నిర్వహించాలని భావిస్తోంది.

**బీఆర్?ఎస్?ను లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ విమర్శలు**

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరు రోజురోజుకూ మరింత ముదురుతోంది. బీఆర్?ఎస్ అధినేత కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావును లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ నేతలు విమర్శలు, ఆరోపణలు చేస్తుండటంతో అదే స్థాయిలో దీటుగా బదులివ్వాలని గులాబీ పార్టీ భావిస్తోంది. ఇటీవలే కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ నేతల వ్యవసాయ క్షేత్రాలు, ఫాంహౌస్‌ల వద్దకు వెళ్లి ఆరోపణలు గుప్పించారు. సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర చేయడం సహా బహిరంగ సభలో కేటీఆర్ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

**కాంగ్రెస్ దూకుడుకు కౌంటర్‌గా**

మాజీ మంత్రి హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేటలో త్వరలోనే రేవంత్ రెడ్డి పర్యటించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఆ తర్వాత ప్రతిపక్ష నేత కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లోనూ సీఎం పర్యటించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ దూకుడుకు కౌంటర్‌గా రాజకీయ కార్యాచరణను మరింత ఉద్ధృతం చేయాలని బీఆర్?ఎస్ భావిస్తోంది.ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా

కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఎప్పటికప్పుడు సమాధానం ఇస్తూనే ప్రభుత్వ వైఫల్యాలు, ఎన్నికల హామీల అమలులో జాప్యం, అవినీతి ఆరోపణలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇకపై కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించడంపై బీఆర్ఎస్‌లో చర్చ సాగుతోంది.

**రాజకీయంగా దీటైన సమాధానమివ్వాలని**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలకు ప్రతిగా కొడంగల్‌లోనే సభ నిర్వహించి రాజకీయంగా దీటైన సమాధానమివ్వాలన్న ఆలోచనలో గులాబీ పార్టీ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. సీఎం సొంత నియోజకవర్గంలోనే భారీ సభ నిర్వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా రాజకీయంగా చర్చనీయాంశంగా మారుతుందని పార్టీ నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం నియోజకవర్గంలో సభ నిర్వహించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ వైఖరిని స్పష్టంగా ప్రజల ముందుంచడంతో పాటు ముఖ్యమంత్రి విమర్శలకు దీటైన సమాధానమిచ్చినట్లు అవుతుందని బీఆర్?ఎస్ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం.

**బహిరంగ సభలు నిర్వహించే అంశంపైచర్చ**

పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కొంతమంది ముఖ్య నేతలతో ఆ అంశంపై ఇప్పటికే చర్చించినట్లు సమాచారం. ముందుగా కొడంగల్‌లో సభ నిర్వహించి, ఆ తర్వాత రాష్ట్రంలోని మంత్రుల నియోజకవర్గాల్లోనూ బహిరంగ సభలు నిర్వహించే అంశంపై గులాబీ పార్టీలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా ప్రజా క్షేత్రంలో పోరాటాన్ని ఉద్ధృతం చేయాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# విద్యుత్ వినియోగదారులపై 'ట్రూ-అప్ ఛార్జీల భారం వచ్చే నెల నుంచి మరింత పెరగనున్న కరెంట్ బిల్లు

2023-24కు సంబంధించి ఏర్పడే రెవెన్యూ లోటును కలిపి ట్రూ-అప్ పేరుతో మొత్తం రూ.7,635.22 కోట్లను వినియోగదారుల నుంచి వసూలుకు అనుమతించాలని కోరుతూ 2025 నవంబర్ 10న ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ డిస్కంలు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలిలో పిటిషన్లు దాఖలు చేశాయి.పిటిషన్లపై బహిరంగ విచారణ చేపట్టిన ఈఆర్?సీ ఇందులో వ్యవసాయానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచే వసూలు చేసుకోవాలని డిస్కంలకు తెలిపింది. మిగిలిన రూ.5,420.23 కోట్లను వ్యవసాయేతర కనెక్షన్ల వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవచ్చని తెలిపింది. కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను కొంతకాలం పెండింగ్ పెట్టాలని ప్రభుత్వం ఈఆర్‌సీకి గత మార్చిలో విజ్ఞప్తి చేసింది. దాంతో వీటిపై ఉత్తర్వులు జారీ చేయకుండా ఈఆర్‌సీ ఆపేసింది. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తాజాగా మళ్లీ ఈఆర్‌సీ ఆదేశాలు జారీ చేసింది.

**ట్రూ-అప్ ఛార్జీలు అంటే?**

కరెంట్ కొనుగోలుకు వాటికి మించి ఖర్చైనా, రెవెన్యూ రాబడి అంచనాల కంటే తక్కువ వచ్చినా దాని లోటును భర్తీ చేసుకునే ప్రక్రియలో వసూలు చేసుకునే సొమ్మునే ట్రూ-అప్ అని అంటారు. ఇలా 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా చేసిన ఖర్చును, 2023-24 రెవెన్యూ లోటును కలిపి తెలంగాణలో ట్రూ-అప్ ఛార్జీల పేరుతో డిస్కంలు వసూలు చేస్తాయి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు ఎంత కరెంటును కొనాలి? వినియోగదారుల నుంచి ఎంత రెవెన్యూ (రాబడి) వస్తుందనే అంచనాలను తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ప్రతి ఏడాది మార్చిలో ఆమోదించి తదుపరి ఉత్తర్వులను జారీ చేస్తుంది.

**ఉత్తర డిస్కంలో 26 నెలలు, దక్షిణ డిస్కంలో 29 నెలలు**

ట్రూ-అప్ ఛార్జీలను వచ్చే నెల నుంచి జారీ చేసే కరెంటు బిల్లుల నుంచే ప్రారంభించాలని డిస్కంలను ఈఆర్?సీ ఆదేశించింది. 2022-23, 2023-24లలో ప్రతి కనెక్షన్‌కు ఎన్ని యూనిట్లు వాడారనేది అంశాన్ని పరిగణలోకి తీసుకుని పరిశీలించి, మొదటి నెల (నవంబరు) బిల్లులో యూనిట్‌కు 30 పైసలు, ఆ తర్వాత నెల నుంచి 50 పైసల చొప్పున ట్రూ అప్? ఛార్జీలు వసూలు చేయాలని స్పష్టం చేసింది. ఎస్పీడీసీఎల్ సంస్థ(డిస్కం) పరిధిలోని వినియోగదారుల నుంచి వచ్చే 29 నెలలపాటు ఎన్పీడీసీఎల్ పరిధిలో రాబోయే 26 నెలలపాటు ఈ ట్రూ అప్ ఛార్జీలు వసూలు చేయాలని సూచించింది. సాధారణ కరెంటు బిల్లుకు ఇది అదనపు వసూలు అయినందున వినియోగదారులపై మరింత ఆర్థికభారం పడనుంది. తెలంగాణలో ఉచిత విద్యుత్ విధానం అమలవుతున్న నేపథ్యంలో వ్యవసాయ కనెక్షన్ల వినియోగదారులపై నేరుగా ట్రూ-అప్ ఛార్జీలను విధించరు. వ్యవసాయ రంగానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్నే అడగాలని డిస్కంలకు ఈఆర్‌సీ స్పష్టం చేసింది.

**బిల్లులో ప్రత్యేకంగా చూపాల్సిందే**

ట్రూ-అప్ ఛార్జీ ఎంత వసూలు చేస్తున్నారనేది ప్రతినెలా జారీ చేసే కరెంటు బిల్లులో ప్రత్యేకంగా చూపాలని ఈఆర్?సీ చెప్పింది. అది ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిందో నెలవారీ వినియోగ పరిమాణం, వర్తించిన యూనిట్ రేటును కూడా బిల్లులో స్పష్టంగా చూపాలని ఆదేశించింది. ఇతర ఛార్జీలతో ఈ ట్రూ-అప్‌ను కలపకూడదని ఈఆర్ సీ సూచించింది.

2022-23 విద్యుత్ కొనుగోలు అదనపు వ్యయం - రూ.5,186.29 కోట్లు 2023-24 రెవెన్యూలోటు - రూ.2,448.93 కోట్లు మొత్తం ట్రూ-అప్ - రూ.7,635.22 కోట్లు

# కృష్ణా జలాల వినియోగంపై దృష్టి పెట్టండి ఎక్కువ వాటా సాధించేందుకు ప్రయత్నించండి సీఎం ఆదేశాలు

ప్రస్తుతం మిగిలిన జలాలను వాడుకోవడానికి ఉన్న అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. కృష్ణా జలాల సద్వినియోగంపై దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం?లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతల తర్వాత మళ్లీ సమస్యలు రాకుండా చూసుకోవాలని, డిజైన్లకు కేంద్ర జలసంఘం కమిటీ ఆమోదించిన తర్వాత పనులు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. కాళేశ్వరం అదనపు టీఎంసీ పనుల్లో పెండింగ్ అంశాలపై రిపోర్టు సిద్ధం చేయాలని సూచించారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై సోమవారం సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు.కృష్ణా బేసిన్ పరిధిలో ఇంకా నీటి వినియోగానికి ఎక్కడెక్కడ అవకాశాలు ఉన్నాయో పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కృష్ణా పరీవాహకంలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులు, వాటి కేటాయింపులు, వినియోగాన్ని తేల్చాలని సూచించారు. ఇంకా నీటి వినియోగానికి అనువైన ప్రాంతాలు, ప్రాజెక్టుల నిర్మాణానికి ఉన్న అనుకూలతలు గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కేటాయింపుల మేరకు పూర్తి స్థాయి నీటి వినియోగంపై నిశితంగా దృష్టి సారించాలని సూచించారు. కృష్ణా జలాల్లో ఎక్కువ వాటా సాధించేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. డిండి ఎత్తిపోతల పథకంపైనా సమావేశంలో చర్చకు వచ్చినట్లు సమాచారం. డిండికి నీటి కేటాయింపుల సమస్యను పరిష్కరిస్తామన్న సీఎం, ఆ విషయాన్ని ప్రభుత్వం చూసుకుంటుందని, క్షేత్రస్థాయిలో వేగంగా పనులు చేయాలని ఇంజినీర్లకు సూచించినట్లు సమాచారం. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్? నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తీసుకోవాలని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించినట్లు తెలిసింది. ఆ మేరకు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో ప్రాజెక్టుల కింద రూ.కోట్లు వ్యయం చేసినా ఆయకట్టుకు మాత్రం నీరు అందడం లేదని సీఎం రేవంత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కాళేశ్వరం ఆదనపు టీఎంసీ కింద రూ.వేల కోట్లు ఖర్చు చేశారని, భూసేకరణ, పునరావాసం సమస్యలు పరిష్కరించకపోవడం, కాలువల వ్యవస్థ నిర్మించకపోవడంతో రూ.కోట్లు వృథాగా మారాయని తెలిపారు. ఎల్లంపల్లి నుంచి మిడ్? మానేరు మీదుగా మల్లన్న సాగర్ వరకు అదనపు టీఎంసీ పనులు ఎంతవరకు వచ్చాయో పరిశీలించాలన్న సీఎం, ఏయే సమస్యలు అవరోధంగా మారాయో తేల్చాలని సూచించగా, అధికారులు పలు వివరాలు తెలిపినట్లు సమాచారం.

**భూ సేకరణ సమస్యలు**

ఎల్లంపల్లి నుంచి మిడ్? మానేరు వరకు నాలుగు, అక్కడి నుంచి మల్లన్నసాగర్ వరకు నాలుగు ప్యాకేజీలుగా పనులు చేపట్టగా మొత్తం రూ.18 వేల కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు. రూ.2,200 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించడం సహా భూ సేకరణ సమస్యలున్నట్లు అధికారులు వివరించారు. భూ సేకరణ చేయకుండా ప్రధాన పనులు చేసి ఏం లాభమని సీఎం ప్రశ్నించినట్లు సమాచారం. అన్ని అంశాలపై ఒక రిపోర్టు సిద్ధం చేస్తే త్వరలో ప్రత్యేకంగా చర్చించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్లు తెలిసింది. కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణపై సీఎం ఆరా తీశారు. మూడు బ్యారేజీలను పునరుద్ధరించి మళ్లీ వినియోగంలోకి తేవాలంటే ఎగువ, దిగువ ప్రాంతాల్లో డయాఫ్రం వాల్ కట్టాల్సి ఉంటుందని అధికారులు వివరించినట్లు తెలిసింది. పునరుద్ధరణ డిజైన్లకు తుదిరూపు ఇచ్చి సెంట్రల్ వాటర్ కమిషన్ ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ ముందు పెట్టాలని, ఆమోదం తర్వాతే పనులు ప్రారంభించాలని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. పూర్తి స్థాయిలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, మరమ్మతుల అనంతరం మళ్లీ సమస్యలు ఉత్పన్నం కావద్దని సీఎం వ్యాఖ్యానించినట్లు తెలిసింది. బ్యారేజీల్లో పరీక్షలు, పునరావాస డిజైన్లు, పునరుద్ధరణ పనుల ప్రణాళికలు ఎక్కడి వరకు వచ్చాయంటూ సీఎం ప్రశ్నించగా అధికారులు పలు విషయాల గురించి వివరించారు. ప్రాజెక్టుల కింద భూసేకరణ వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఇస్తుంటే పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతోందన్న సీఎం, లక్ష్యం మేరకు పనులు చేయడానికి ఎంత సమయం పడుతుందని ప్రశ్నించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం కోసం రూపొందించిన పీఎఫ్ఆర్ నివేదికపై చర్చించినట్లు సమాచారం.

# చెన్నై పోర్టులో భారీగా చైనా బాణసంచా పట్టివేత

హైదరాబాద్ డీఆర్ఐ జోనల్ యూనిట్‌కు అందిన పక్కా సమాచారంతో అధికారులు చెన్నై పోర్టులోని అనుమానాస్పద కంటైనర్లపై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డిక్లేర్ చేసిన సరుకు వెనుక భారీగా చైనా తయారీ బాణసంచాను దాచి తరలిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. స్టేషనరీ వస్తువులు, మెడికల్ గ్లౌజులు, ప్లాస్టిక్ క్లిప్స్, హెయిర్ బ్యాండ్స్, స్టోరేజ్ వార్డ్‌రోబ్స్, షూ ర్యాక్స్ తదితర వస్తువుల పేరుతో కంటైనర్లలో సరుకును ప్రకటించినప్పటికీ, వాటి వెనుక కార్టన్లలో భారీ మొత్తంలో చైనా బాణసంచాను అక్రమంగా దాచినట్లు డీఆర్ఐ అధికారులు గుర్తించారు. చైనా బాణసంచా దిగుమతిపై నిబంధనలు కఠినంగా ఉన్నప్పటికీ, ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా తప్పుడు వివరాలతో సరుకును దిగుమతి చేసుకున్నట్లు అధికారులు నిర్ధారించారు. బాణసంచా, పైరోటెక్నిక్ వస్తువుల దిగుమతికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ తో పాటు పెట్రోలియం అండ్ ఎక్స్‌ప్లోజివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ అనుమతులు తప్పనిసరి. అలాగే ఎక్స్‌ప్లోజివ్స్ రూల్స్, 2008 నిబంధనలను సైతం పాటించాల్సి ఉంటుంది. అయితే ఈ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించి, తప్పుడు డిక్లరేషన్‌తో ఇతర వస్తువుల పేరుతో చైనా బాణసంచాను దేశంలోకి తరలించేందుకు యత్నించినట్లు డీఆర్ఐ దర్యాప్తులో తేలింది. కస్టమ్స్ యాక్ట్, 1962 నిబంధనల ప్రకారం రూ.12 కోట్ల విలువైన బాణసంచాను అధికారులు జప్తు చేశారు. ఈ అక్రమ దిగుమతుల వెనుక ఉన్న వ్యక్తులు, సంస్థలు, సరఫరా వ్యవస్థపై విచారణ కొనసాగిస్తున్నారు. దేశంలోకి నిషేధిత, నియంత్రిత వస్తువుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చేపడుతున్న నిఘా చర్యల్లో భాగంగానే ఈ భారీ పట్టివేత సాధ్యమైందని అధికారులు వెల్లడించారు. డీఆర్ఐ చర్యలతో స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లో తీవ్ర కలకలం రేగింది.

# మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు

మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు ప్రధాని మోదీ మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నలుగురూ కలిసి దేశానికి వ్యతిరేకంగా 'ఓటు చోరీ' కుట్రకు పాల్పడ్డారని, ఇది ముమ్మాటికీ 'దేశద్రోహం' అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వీరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం తథ్యమని హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా మంగళవారం ఇండియా కూటమి ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కదం తొక్కారు. పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దాదాపు 300 మంది ఎంపీలు ర్యాలీగా వెళ్లారు. అయితే ఆకాశ్ వాణి భవన్, నీతి ఆయోగ్ కార్యాలయాల సమీపంలో భద్రతా సిబ్బంది రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర ఎంపీలను అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

# రష్యాలో ఆర్మీ ఉద్యోగం పేరుతో దారుణ మోసం

ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఒక యువకుడు ఏజెంట్ మోసం కారణంగా రష్యా ఆర్మీలో చిక్కుకున్న ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన దొమ్మాటి కిషన్ ఉపాధి నిమిత్తం రష్యాకు వెళ్లి అక్కడ తీవ్ర అభద్రతా పరిస్థితుల్లో చిక్కుకున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి సిరిసిల్లకు చెందిన 'ఆదిత్య మ్యాన్ పవర్' ఏజెంట్ దార్నం శ్రీనివాస్ నమ్మబలికి కిషన్‌ను రష్యాకు పంపించారు. అయితే, అక్కడికి వెళ్లిన తర్వాత కిషన్‌ను బలవంతంగా రష్యా ఆర్మీలో చేర్పించడమే కాకుండా, ఉక్రెయిన్ సరిహద్దు యుద్ధ ప్రాంతానికి తరలించినట్లు ఆయన తన భార్య రక్షితకు ఫోన్ చేసి తెలిపారని సమాచారం. ఈ విషయం తెలిసిన వెంటనే తీవ్ర దిగ్భ్రాంతికి గురైన భార్య రక్షిత, కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. తమను మోసం చేసిన ఏజెంట్ దార్నం శ్రీనివాస్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. రక్షిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఉపాధి పేరుతో వెళ్లి యుద్ధ భూమిలో చిక్కుకున్న దొమ్మాటి కిషన్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని సురక్షితంగా స్వదేశానికి రప్పించాలని, అధికారులకు బాధిత కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నడిరోడ్డుపైకి వస్తుంది - స్కూటీ డిక్కీ తెరుస్తుంది

లంచాలు తీసుకోవడంలో ఆ అధికారిణి రూటే సెపరేటు. కార్యాలయం లేదా ఇంట్లో లంచం తీసుకుంటే దొరికిపోతానని ఏకంగా నడిరోడ్డునే తన అక్రమ వసూళ్లకు అడ్డాగా మార్చుకుంది. సైలెంట్‌గా ఓ స్కూటీ వేసుకొని వచ్చి, ఏం ఎరుగని అమాయకురాలిలా యాక్టింగ్ చేస్తూ డిక్కీ తెరవడం, అక్రమ సొమ్మును అందులో వేసుకొని దర్జాగా జారుకోవడం ఆ అధికారిణి తీరు. కానీ ఈసారి ఆమె స్కెచ్ బెడిసికొట్టింది. ఏకంగా రూ.15 లక్షలు డిమాండ్ చేసి ఎప్పటిలాగానే రోడ్డుమీదకు స్కూటీ వేసుకొచ్చిన మెహిదీపట్నం టౌన్ ప్లానింగ్ అధికారిణి సునీత, ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికింది.అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ వసూళ్లు మెహిదీపట్నం టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సునీత తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఏసీబీ గుర్తించింది. పద్మనాభనగర్‌లో జీ ప్లస్-3 భవనం నిర్మిస్తున్న ఓ ఇంటి యజమానిని టార్గెట్ చేసిన సునీత, భవనం అక్రమమని బెదిరింపులకు దిగింది. నిర్మాణాన్నిఅడ్డుకోకుండా ఉండాలంటే రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. రోజుల తరబడి సాగిన బేరసారాల తర్వాత చివరకు రూ.8 లక్షలకు డీల్ కుదిరింది. రూ.లక్షల్లో లంచం ఇచ్చేందుకు ఇష్టపడని బాధితుడు నేరుగా ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో టౌన్ ప్లానింగ్ అధికారిణి సునీతను పట్టుకునేందుకు అధికారులు పక్కా ప్లాన్ వేశారు.

**స్కూటీ డిక్కీలో లంచం డబ్బు**

ఒప్పందంలో భాగంగా తొలి విడత డబ్బులిచ్చేందుకు బాధితుడు లక్డీకాపూల్ టెలిఫోన్ భవన్ వద్దకు చేరుకున్నాడు. అప్పటికే అక్కడ ఏసీబీ అధికారులు మాటువేశారు. డబ్బులు చేతికి ఇవ్వకుండా స్కూటీ డిక్కీలో వేయాలని సునీత చెప్పింది. గతంలోనూ పలువురి నుంచి ఆమె లంచం సొమ్మును ఇదే తరహాలో డిక్కీలో వేయించుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. బాధితుడు రూ.4 లక్షలను డిక్కీలో వేయగానే సునీతను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ట్రాప్ అనంతరం తాను డబ్బులు ముట్టుకోలేదంటూ సునీత బుకాయించినట్లు అధికారులు తెలిపారు.

# హార్మూజ్‌లో వాణిజ్య నౌకపై దాడి

హార్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకపై దాడి- పనామా జెండాతో వెళ్తున్న ఎమ్‌టీ ఆన్ పీస్ నౌకపై ప్రొజెక్టైల్ దాడి- 11 మంది భారతీయ నావికులకు తీవ్ర గాయాలుహార్మూజ్? జలసంధిలో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. జలసంధిలో ప్రయాణిస్తున్న ఓ వాణిజ్య నౌకపై క్షిపణి దాడి జరిగింది. ఈ ఘటనలో 11 మంది భారతీయ నావికులతో సహా మొత్తం 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. అంతర్జాతీయ జలాల్లో వాణిజ్య నౌకలు, నావికులపై దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేసింది.మంగళవారం హార్మూజ్‌లో పనామా జెండాతో ప్రయాణిస్తున్న ఎంటీ ఆన్ పీస్? (×మీా 9893804) అనే నౌకపై క్షిపణి దాడి జరిగింది. దాడి జరిగిన సమయంలో నౌకలో మొత్తం 19 మంది సిబ్బంది ఉన్నారని విదేశాంగ శాఖ తెలిపింది. వీరిలో 17 మంది భారతీయులేనని పేర్కొంది. ఘటనలో 12 మంది గాయపడగా 11 మంది భారతీయ నావికులు చెప్పింది. గాయపడిన వారిని ఒమన్ అధికారుల సహకారంతో సురక్షితంగా తరలించి ఖసబ్‌లో వైద్య చికిత్స అందిస్తున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. క్షతగాత్రులను సకాలంలో స్పందించి సహాయం అందించిన ఒమన్ ప్రభుత్వానికి భారత విదేశాంగ శాఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

**'వెంటనే దాడులు ఆపాలి'**

మరోవైపు వాణిజ్య నౌకలపై జరుగుతున్న వరుస దాడులపై కూడా విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పౌర మౌలిక సదుపాయాలు, వాణిజ్య నౌకలు, నావికులను లక్ష్యంగా చేసుకోవడం తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసింది. అలాగే ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు దాడులకు ముగింపు పలకాలని పిలుపునిచ్చింది. అంతర్జాతీయ జలమార్గాల్లో నౌకాయానం, వాణిజ్యం ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగేందుకు అవసరమైన పరిస్థితులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పేర్కొంది. సముద్ర మార్గాల్లో భద్రత తమకు అత్యంత ముఖ్యమైన అంశమని స్పష్టం చేసింది.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బర్డ్స్ వాచింగ్ ప్రోగ్రాం

జైపూర్, అక్టోబర్ 06, తెలంగాణ పత్రిక :

వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా జైపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, విద్యార్థులను అటవీ శాఖ ఆధ్వర్యంలో వనదర్శనానికి తీసుకెళ్లారు. అనంతరం బర్డ్ వాచింగ్ ప్రోగ్రాం ని నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, అడవులు, వన్యప్రాణులు, అనేక రకాల పక్షులను పర్యావరణాన్ని జీవవైవిధ్యానికి సంబంధించిన వివిధ అంశాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్



ఆఫీసర్ రామకృష్ణ సర్కార్, బీట్ ఆఫీసర్లు వసంతలక్ష్మి , కే.రమేష్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యా



లయం అధ్యాపకురాలు సౌదర్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హైరిస్క్ గర్భిణీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ సుజాత

-ఏఎన్ఎంలకు హైరిస్క్ మేనేజ్మెంట్ పై శిక్షణ

జగిత్యాల, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక)

హైరిస్క్ గర్భిణీల విషయంలో ఏఎన్ఎంలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జి. సుజాత సూచించారు. జగిత్యాల పట్టణంలోని ఐఎంఏ హాల్లో ఏఎన్ఎంలకు హైరిస్క్ మేనేజ్మెంట్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత మాట్లాడుతూ ప్రతి గర్భిణీని ముందుగానే గుర్తించి హైరిస్క్ కేసుల జాబితా తయారు చేయాలని



సూచించారు. రక్తహీనత బీపీ షుగర్ వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని ప్రమాదకర కేసులను సకాలంలో ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయాలన్నారు. తల్లీ బిడ్డల మరణాలను నివారించడమే మన



ప్రధాన లక్ష్యం కావాలని డాక్టర్ సుజాత సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ ఎన్. శ్రీనివాస్ డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి శిక్షణ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఏఎన్ఎంలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి






- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల, అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక):

ఇండియా కూటమి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో మిత్రపక్షాల నాయకులతో నిర్వహించిన "ప్రజాస్వామ్య పరిరక్షణ వారోత్సవం -- ఓటును కాపాడండి, దేశాన్ని రక్షించండి" కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని పెద్ద సంఖ్యలో ప్రజల ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత విలువైన హక్కు అని ఓటు హక్కును కాపాడుకోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమేనని మంత్రి అన్నారు. ఎన్నికల జాబితాల్లో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా పారదర్శకమైన ప్రక్రియ ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల మార్పులు తొలగింపుల విషయంలో ప్రజలకు పూర్తి స్పష్టత ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ నాయకులు పొద్దున లేవగానే దేవుడి పేరు చెప్పడం మతాల పేరుతో రాజకీయాలు చేయడం తప్ప ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని మంత్రి విమర్శించారు. మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలకు స్వస్తి పలకాలని అన్నారు. దేశ ప్రజలందరినీ కలుపుకొని ముందుకు తీసుకెళ్లే రాజకీయాలు అవసరమని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కును ఎవరైనా ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తే ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. యువత విద్యార్థులు ప్రజాసంఘాలు ప్రజాస్వామ్య పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నిర్ణేతలని ప్రజల ఓటుతోనే ప్రభుత్వాలు ఏర్పడతాయని మంత్రి తెలిపారు. "ఓటును కాపాడండి.. దేశాన్ని రక్షించండి" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజల హక్కులు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేరబోయినగూడెంపై ప్రేమ.. తుంగగూడెంపై వివక్ష ఎందుకు

-ఇసుక రీచ్‌ల కేటాయింపుల్లో వ్యత్యాసాలపై ట్రాక్టర్ యజమానుల ఆవేదన

సూర్యాపేట, అక్టోబరు 6, తెలంగాణ పత్రిక ,సూర్యాపేట జిల్లా ప్రతినిధి :

ఇసుక రీచ్‌ల నిర్వహణ, ట్రాక్టర్ల కేటాయింపు, ఇసుక బిల్లుల విషయంలో మైనింగ్ శాఖ తీరుపై జిల్లాలోని పలువురు ట్రాక్టర్ యజమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకే ప్రాంతానికి సమీపంలో ఉన్న పేరబోయినగూడెం, తుంగగూడెం రీచ్‌ల నుంచి ఇసుక సరఫరాలో ధరలు, దూరాలు, ట్రిప్పుల కేటాయింపుల్లో వ్యత్యాసాలు ఎందుకు ఉంటున్నాయనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ట్రాక్టర్ యజమానుల ఆరోపణల ప్రకారం.. నిబంధనల ప్రకారం వ్యవహరించే వారికి సమీప ప్రాంతాల్లోనే ఇసుక కేటాయింపులు జరుగుతుండగా, మరికొందరికి దూర ప్రాంతాలకు ట్రిప్పులు లభిస్తున్నాయని, దీంతో ఒక్కో ట్రిప్పుపై ఆదాయంలో భారీ తేడా వస్తోందని చెబుతున్నారు. కొందరికి రూ.5 వేల నుంచి రూ.8 వేల వరకు ఆదాయం వస్తుండగా, మరికొందరికి రూ.800-- రూ.1,000 మాత్రమే మిగులుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యత్యాసానికి కారణమేంటో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఒకే ప్రాంతానికి.. రెండు రేట్లు ఎందుకు?**



పేరబోయినగూడెం, తుంగగూడెం రీచ్‌లు సమీపంలోనే ఉన్నప్పటికీ బుకింగ్ పరిధి, బిల్లుల విషయంలో తేడాలు కనిపిస్తున్నాయని ట్రాక్టర్ యజమానులు పేర్కొంటున్నారు. ఉదాహరణకు ఒకే గ్రామానికి పేరబోయినగూడెం నుంచి రూ.5,449 బిల్లు వస్తే, తుంగగూడెం నుంచి రూ.5,069 బిల్లు రావడం ధరల వ్యత్యాసంపై సందేహాలకు తావిస్తోంది. ఒకే ప్రాంతానికి ఇసుక సరఫరా చేస్తున్నప్పుడు రీచ్‌ను బట్టి ధర ఎందుకు మారుతుందో మైనింగ్ శాఖ వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**స్థానిక ట్రాక్టర్లకు ప్రాధాన్యత ఎక్కడ?**

రీచ్‌లు ఉన్న మండలాల స్థానిక ట్రాక్టర్ యజమానులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర మండలాల ట్రాక్టర్లకు అనుమతులు కల్పిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. స్థానికులకు అవకాశాలు కల్పించాలని పలుమార్లు వినతులు చేసినా స్పందన లేకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇసుక కేటాయింపులు, బుకింగ్ పరిధి, ట్రిప్పుల కేటాయింపు, రవాణా దూరం, బిల్లుల నిర్ణయంలో పారదర్శకత లేకపోతే అనుమానాలు మరింత పెరిగే అవకాశం ఉంది. కంప్యూటర్ ఆధారిత బుకింగ్ వ్యవస్థలో ఎవరికైనా ప్రత్యేక ప్రయోజనం కలుగుతోందా? స్థానికులకు బదులు ఇతర ప్రాంతాల ట్రాక్టర్లకు ప్రాధాన్యత ఎందుకు? ఒకే ప్రాంతానికి రెండు రీచ్‌ల నుంచి వేర్వేరు బిల్లులు ఎందుకు? అనే ప్రశ్నలకు మైనింగ్ అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, రీచ్‌ల వారీగా బుకింగ్ వివరాలు, ట్రిప్పుల కేటాయింపు, వాహనాల జాబితా, బిల్లుల వ్యత్యాసాలను బహిర్గతం చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ట్రాక్టర్ యజమానులు కోరుతున్నారు.

## ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి బాక్సింగ్‌కు ఎంపికైనా ఎం వి బాక్సింగ్ అకాడమీ క్రీడాకారులు



తెలంగాణ పత్రిక కరీంనగర్ అక్టోబర్ 6

కరీంనగర్: ఎం వి బాక్సింగ్ అకాడమీకి చెందిన పటేల్ సిమ్రితా రెడ్డి, సాన్వి సామల, మహమ్మద్ ఫైజాన్ అన్సారీ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎం వి బాక్సింగ్ అకాడమీ డైరెక్టర్ ఎం. వికాస్ కుమార్ క్రీడాకారులను అభినందించి, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి కరీంనగర్‌కు, అకాడమీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే థండర్ ఫ్లెక్స్ జిమ్ డైరెక్టర్లు సయ్యద్ జమాల్ ఉద్దీన్, సయ్యద్ జలాల్ ఉద్దీన్, విన్యాస యోగా డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ ఎంపికైన క్రీడాకారులను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఎంపికైన బాక్సర్లకు హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు.

## ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం 50 వేల చొప్పున చెక్కులు అందజేసిన

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల అర్బన్ మండలంలోని మోతే, దరూర్ గ్రామాలకు చెందిన ముస్లిం మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం 2025--26 కార్యక్రమంలో భాగంగా స్వయం ఉపాధి కల్పన నిమిత్తం మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మోతే గ్రామానికి చెందిన షేక్ బీబీ భర్త షేక్ బికారీ బాషాకు కిరాణా షాపు ఏర్పాటు చేసుకునేందుకు దరూర్ గ్రామానికి చెందిన షబానా భర్త షేక్ అహ్మద్కు టైలరింగ్ బోటిక్ ఏర్పాటు చేసుకునేందుకు ఒక్కొక్కరికి రూ. 50,000 చొప్పున చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. మైనారిటీ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాసవి పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు సర్పంచ్ సంగెపు మహేష్ నాయకులు ములసపు మహేష్ శేఖర్ అధికారులు నాయకులు మైనారిటీ మహిళలు పాల్గొన్నారు.

## శరవేగంగా ఇందిరమ్మ ఇండ్లు

సారంగాపూర్, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల్ లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు శరవేగన కొనసాగుతున్నాయి. పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ మేకల శేఖర్ గ్రామ సెక్రెటరీ సర్వ శ్రేష్ఠ పర్యవేక్షించి ఫోటోలు తీశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు పెండింగ్ లో ఉన్న వాటిని పరిశీలించి త్వరలో విడతలవారీగా బిల్లులు వచ్చే విధంగా లబ్ధిదారులకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ పర్యవేక్షణలో వార్డ్ మెంబర్ వీర్ల సురేష్ మైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కల్వర్ట్ నిర్మాణ పనులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శంకుస్థాపన

జగిత్యాల అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం రాజేశ్వర్ రావు పేటలో 26 లక్షల రూపాయ లతో కల్వర్ట్ మంజూరు చేసి కల్వర్ట్ నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శంకుస్థాపన చేశారు. మెట్‌పల్లి మండలం రాజేశ్వరరావుపేట గ్రామంలో రూ. 26.00 లక్షలతో చేపట్టనున్న నూతన కల్వర్ట్ నిర్మాణ పనులకు కోరుట్ల ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కల్వర్ట్ నిర్మాణంతో శ్మశాన వాటిక దారికి గ్రామ ప్రజలకు రైతులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## 12 అంగన్వాడి టీచర్ల పోస్టులకు 262 దరఖాస్తులు

**-వివరాలు వెల్లడించిన ముధోల్ సీడీపీవో రాజశ్రీ**

**ముధోల్:06అక్టోబర్(తెలంగాణ పత్రిక)**



ముధోల్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 12 అంగన్వాడి టీచర్ల ఖాళీలకుగాను 262 దరఖాస్తులు అభ్యర్థుల నుండి వచ్చినట్లు ముధోల్ సీడీపీవో రాజశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముధోల్ ప్రాజెక్ట్ పరిధిలోని లోకేశ్వరం, బాసర,తానూర్, ముధోల్ మండలాల్లో ఈ నెల 8వ తేదీ నుండి 14 తేదీ వరకు స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ఉద యం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరిశీలించడం జరుగుతుంద న్నారు. 8న ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్, రాంటెక్, బ్రహ్మన్ గావ్,9న లోకేశ్వరం మండ లంలోని పుష్పూర్, సాద్గామ్, మన్మద్,నగర్ తండా,13న తానూరు మండలంలోని మసల్గా తండా, మొగిలి, 01,02కోలూరు, 14న బాసర మండలంలోని సాలాపూర్ గ్రామాల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె కోరారు.

## అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం । అక్టోబర్ 6:**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొ ండ మండల పరిధిలో సంఘం గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండలం సంఘం గ్రామంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని నాలుగు అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తానేష్ గౌడ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు చిన్నారులు, తల్లులకు పౌష్టికాహారం అందించేం దుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణలో అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సేవా సంకల్ప కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడీ సిబ్బందిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగాపురం నరేష్, గంగాపురం శ్రీను, గంగాపురం భాస్కర్, బండ్యాల మహేష్, మెడగోని వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమాధుల ధ్వంసం పై కఠిన చర్యలు తీసుకోవాలి

**కరీంనగర్ జిల్లా అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**



శంకరపట్నం మండల కేంద్రంలో కేశవపట్నం గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ నేతకాని కుల సంఘం పెద్దమనుషులతో కలిసి ధ్వంసమైన సమాధులను పరిశీలిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు బాగుంటే ఓర్వలేని కొందరు దళితుల సమాధులు సైతం బాగుండటాన్ని సహించలేక ధ్వంసం చేస్తున్నారని తీవ్రంగా ధ్వజం ఎత్తారు దళితుల సమాధులపై జరిగిన దాటిని కేవలం సమాధుల ధ్వంసం కాకుండా దళిత సమాజంపై జరిగిన దాడిగా పరిగణించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా స్మశాన వాటిక లకు కేటాయించిన భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు స్మశాన భూముల హద్దులను రెవెన్యూ అధికారులు గుర్తించి స్పష్టమైన మార్కింగ్ చేయాలని అన్యాక్రాంతాన్ని అరికట్టి భూములను పరిరక్షించాలని కోరారు సమాధుల ధ్వంసం ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శ్రీనివాస్ దుర్గం నరేష్ మారుతి నరేష్ బిక్షపతి రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## కరెంటు బిల్లు కంటే ఎక్కువ అదనపు చార్జీలు

**-లబోదిబోమంటున్న వినియోగదారులు**

**-బిల్లు రూ.350.. చార్జీలు రూ.233.. అధికారులు స్పందించి తగ్గించాలని డిమాండ్**

**ఇల్లంతకుంట అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక**




సామాన్య వినియోగదారులకు కరెం టు బిల్లులు భారంగా మారుతు న్నాయి. వాడిన కరెంటుకు బిల్లు ఒక ఎత్తు అయితే, దానిపై విధిస్తున్న అదనపు చార్జీలు మరో ఎత్తుగా ఉం టున్నాయని వినియోగదారులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఇల్లంతకు ంట మండలానికి చెందిన ఒక వినియోగదారుడికి వచ్చిన బిల్లును పరిశీలిస్తే దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. అతను వాడిన కరెంటుకు ఎనర్జీ చార్జీ రూ.350.00మాత్రమే రాగా, దానిపై అదనంగా ఫిక్సెడ్ చార్జీ రూ.90, కస్టమర్ చార్జీ రూ.50, ఎలక్ట్రిసిటీ డ్యూటీ, సర్ చార్జ్ రూ.25, ఏ సీ డి సర్ చార్జ్ రూ.64.80 ఇలా కలిపి మొత్తం అదనపు చార్జీలు రూ.233 వరకు వసూలు చేస్తున్నారు. దీంతో రూ.350 బిల్లు కాస్తా మొత్తం రూ.583 గా మారింది. అంటే వాడిన కరెంటు బిల్లు దాదాపు అంతే మొత్తంలో చార్జీలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలపై ఈ అదనపు చార్జీల భారం తగ్గించాలని, సంబంధిత అధికారులు స్పందించి చార్జీలను తగ్గించి న్యాయం చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

## ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకున్న గవర్నర్ పీఆర్వో దశరథం

**పాపన్నపేట, అక్టోబర్ 06:(తెలంగాణ పత్రిక)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గామాత ఆలయాన్ని మంగళవారం గవర్నర్ పీ ఆర్ ఓ దశరథం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న గవర్నర్ పీఆర్వో దశరథంను ఆలయ ఈఓ మఠం వీరేశం, దేవస్థానం సిబ్బంది, ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ విశి ష్టత, పూజా కార్యక్రమాల వివరాలను గవర్నర్ పీఆ ర్వో దశరతానికి వివరించారు. ఆయన ఆలయ పరిస రాలను పరిశీలించి, అమ్మవారిని దర్శించుకోవ డం



పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రామచ ందర్ రాజు, ఏపీఆర్ఓ బాబు రావు, ఆలయ సిబ్బందిసూ ర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవో 76 దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి

**-పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి**

**-రికార్డుల ఆధారంగా పారదర్శకంగా పరిశీలన చేపట్టాలి**

**- ఒవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**కొత్తగూడెం, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక క్రైమ్ రిపోర్టర్ కురిమెళ్ళ శంకర్):**

జీవో నెంబర్ 76 కింద వచ్చిన దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జీవో 76 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, రికార్డుల ఆధారంగా పారదర్శకంగా పరిశీలన చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. 22-ఎ, ప్రభుత్వ స్థలాలు, సింగరేణి భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న నిరుపేదలకు పట్టాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు, అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఈ



సమావేశంలో అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లాలోని తహసీల్దార్లు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

**- ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం:**

**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక**

ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని జిల్లెళ్ళ గ్రామం గుమ్మకొండ అంజయ్య గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఠ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్న గారు మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య,మాజీ ఉపసర్పంచ్ పాండు గౌడ్,మాజీ ఎంపీటీసీ శోభా శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు ముత్యాల నరేష్,దీ=ూ పార్టీ సీనియన్ నాయకులు ముత్యాల



రమేష్,గుమ్మకొండ రమేష్,బంగారు,ఎముక ఈదమయ్యా,విష్ణు,గ్రామ యువకులు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వాన్ని మరవలేకున్నా విద్యుత్ సంస్థ



**-ఎం ఎల్ ఎ మైనంపల్లి రోహిత్ రావు చోరవతో నైన**

**-శాఖాధికారుల నంబర్లు అందుబాటులో ఉంటాయా!**

**-ప్రభుత్వము మారి రేవంత్ ప్రభుత్వం వచ్చి రెండెళ్లైనా టి ఎస్ నుండి టి జి కి మారని విద్యుత్ సంస్థ**

**-విద్యుత్ అధికారుల ఫోన్, సెల్ నంబర్లూ నేటికి గూగుల్లో పాతవే ఉండడము**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)**

**06 అక్టోబర్**

కేసీఆర్ ప్రభుత్వ పాలన మారి రేవంత్ ప్రభుత్వం వచ్చి రెండెళ్లైనా "టిఎస్ ఎస్పిడి సిఎల్" నుండి "టిజిఎస్పిడిసిఎల్"కు విద్యుత్ సంస్థ మా ర్చుకోలేకపోతుంది. అలసత్వమో, నిర్లక్ష్మో,జ వాబుదారితనం లేకపోవడమో గాని అరచేతిలో స్మార్ట్ ఫోన్ ఉన్నా ప్రతి ఒక్కరు ఎదైనా సమస్య వస్తే ఖచ్చితంగా సంబందిత శాఖకు చెంది న కాంప్లైంట్




నంబర్ కో అధికారికో సమాచారం తెలుసుకోవడానికి సాదరణంగా గూగుల్ను సర్ఛ్ చేస్తారు.రేవంత్ ప్రభుత్వం వచ్చి రెండెల్లైనా "టిఎస్ ఎస్పిడిసిఎల్" నుండి "టిజిఎస్పిడిసిఎల్"కు విద్యుత్ సంస్థ మార్చుకోలే ధు.కె సి ఆర్ ప్రభు త్వం ఉన్న పదేళ్లలో తెలంగాణ వచ్చిన తొలి ఎడాదిలో తెలంగాణ రాష్ట్రం అనే పదాన్ని ఆంగ్లంలో "తెలంగాణ స్టెట్" (టి ఎస్) గా ప్రభుత్వ అధికార వెబ్‌సైట్ లలో వాహన రిజిస్ట్రేషన్ నంబర్లలో వాడారు. గత రెండేళ్ళ కృతం రేవంత్ ప్రభుత్వం రాగనే (టి ఎస్) ను ( టి జి) గజిట్ తెచ్చి అధికారికంగా మారుస్తు అన్నీ శాఖలలో (టి జి) గా వ్యవహరించాలని అదేశాలు జారి చేసింది.అలాగే సుపరిపాలన




అందిస్తానని ఎ శాఖ అధికారి ఎంత హోదాలో ఉన్నా పౌరులకు అందుబాటులో ఉండాలి అని నిక్కచ్చిగా తేల్చి చెప్పింది పైరవిలకు తావు లేకుండా ప్రజాస్వామ్య పాలన అందిస్తమని ప్రజా సమస్యలు పారిష్కారం చేయడనికి కంకణ బద్ధులై ఉంటామని రేవంత్ సర్కార్ తేలిపింది.ఇక నైనా ఎం ఎల్ ఎ మైనంపల్లి రోహిత్ రావు చోరవతో శాఖాధికారుల నంబర్లు అందుబాటులో ఉంటాయా! ఉంటె అందరికి ఉపయోగంగా ఉంటుందనీ ప్రజలు కోరుతున్నారు.

# సద్దుల బతుకమ్మకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**-24 వార్డుల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి**

**-13వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ దండు సారయ్య**

తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(అక్టోబర్6):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను ఇల్లందు పట్టణంలోని అన్నివార్డుల్లో మహిళలు ఘనంగా నిర్వహించుకునేందుకు మున్సిపల్ అధికారులు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య కోరారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ. .ఇల్లందు పట్టణంలోని 24 వార్డుల్లోనూ బతుకమ్మ పండుగను మహిళలు పెద్దఎత్తున నిర్వహిస్తారని,శ్రీ ఈ నేపథ్యంలో ప్రతివార్డులో బతుకమ్మ ఆడే ప్రదేశాలను ముందుగానే గుర్తించి పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లు, అవసరమైన ప్రదేశాల్లో బ్లీచింగ్ తదితర వసతులు కల్పించాలని ఆయన సూచించారు. బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రాంతాల్లో వీధిదీపాలు, తాగునీరు, పారిశుద్ధ్య సిబ్బంది చెత్త తొలగింపు వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలని మున్సిపల్ అధికారులను కోరారు. అలాగే పండుగ సందర్భంగా మహిళలు పెద్దసంఖ్యలో ఒకే ప్రదేశంలో చేరే అవకాశం ఉన్నందున పోలీస్ అధికారులు కూడా భద్రతా చర్యలు చేపట్టి ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జననేత దండు సారయ్య విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ వేడుకలు ప్రతివార్డులో ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో మహిళలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా జరిగేలా మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని పట్టణంలోని అన్నివార్డుల్లో అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ముందస్తు ఏర్పాట్లు పూర్తిచేయాలని, మహిళలకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య పేర్కొన్నారు.



# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ





తెలంగాణ పత్రిక, దమ్మపేట, అక్టోబర్ 06

దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు మంగళవారం సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఆరుగురు లబ్ధిదారులకు రూ.2,02.000/- రెండు లక్షల రెండు వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామ పెద్దలు అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, పగడాల రాంబాబు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజలు అవసరమైన సందర్భాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ కార్యదర్శి కొల్లు దుర్గారావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు పెరుమాళ్ళ కృష్ణమూర్తి, చిన్నశెట్టి గోపి, ముక్తేశ్వరరావు, గట్ల సర్వేశ్వరరావు, కుప్పాల రాంబాబు, దారా సత్యనారాయణ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు

సూర్యాపేట, అక్టోబర్ 6, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళానాయక్ :

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించే వారికి ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. పోలీసుల విధులు, ప్రజలకు అందిస్తున్న సేవలు, పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు, విధి నిర్వహణ వంటి అంశాలను ప్రతిబింబించే ఫోటోలు, షార్ట్ ఫిల్మ్‌లను పోటీలకు పంపించాలని సూచించారు. 2025 అక్టోబర్ నుంచి 2026 అక్టోబర్ వరకు తీసిన ఫోటోలను మాత్రమే పోటీలకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపారు. పోటీదారులు మూడు ఫోటోలు, అలాగే 3 నిమిషాల నిడివి మించని ఒక షార్ట్ ఫిల్మ్‌ను సమర్పించాల్సి ఉంటుంది. జిల్లా స్థాయిలో అందిన ఎంట్రీల నుంచి ఉత్తమ మూడు షార్ట్ ఫిల్మ్‌లు, మూడు ఫోటోలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు ఎస్పీ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన విజేతలకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. షార్ట్ ఫిల్మ్‌ను పెన్‌డ్రైవ్‌లో, 10 ఐ 8 అంగుళాల పరిమాణంలో మూడు ఫోటోలను హార్డ్ కాపీలతో పాటు సాఫ్ట్





కాపీ రూపంలో పెన్‌డ్రైవ్‌లో పొందుపరిచి అక్టోబర్ 22వ తేదీలోపు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ పీఆర్ఓకు అందజేయాలని ఎస్పీ సూచించారు. జిల్లాలోని ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్ రూపకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ నరసింహ కోరారు. మరిన్ని వివరాలకు పీఆర్ఓ: 8712686059

# సారంగాపూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

**-కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

సారంగాపూర్, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో 10 లక్షల నిధులతో నిర్మించనున్న జాగృతి మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు రామాలయం వద్ద 3 లక్షల నిధులతో నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. సారంగాపూర్ నాయకపుగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీటీఆర్ లను ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సారంగాపూర్ మండలానికి మంజూరైన 13 మందికి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 13 లక్షల చెక్కులను 28 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 10 లక్షల 70 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రహదారులు విద్యుత్ తదితర సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తూ సారంగాపూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరుతో గ్రామాల్లో పండగ వాతావరణం ఉందని గత ప్రభుత్వంలో చేసిన అభివ్రుద్ధి పనులకు సర్పంచులకు కాంట్రాక్టర్ లకు ఇప్పుడు బిల్లులు చెల్లిస్తున్నాం. రోళ్ళవాగు ప్రాజెక్ట్ కి 40 కోట్ల మంజూరు చేశామని అటవీ అనుమతులు కోసం కృషి చేస్తున్నామని అన్నారు. బీర్పూర్ ఘాట్ రోడ్డు డబల్ రోడ్డు మంజూరు అయిందని అటవీ అనుమతులు రావాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చేకూట అరుణశేఖర్ పుష్పనాథ్ మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ సొల్లు సురేందర్ పాక్స్ చైర్మెన్లు మల్లారెడ్డి ఏలేటి నరసింహ రెడ్డి పాక్స్ వైస్ చైర్మన్ బాపిరాజు ఎంపీఓ సలీం డిప్యూటీ తహసీల్దార్ సుమతి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి నాయకులు కోల శ్రీనివాస్ రాజేందర్ రెడ్డి సర్పంచులు ఉప సర్పంచులు మాజీ సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్లోని మహాశక్తి ఆలయంలో ఈనెల 11 నుండి 26 వ తారీకు వరకు నవరాత్రి ఉత్సవాలు



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీ శీనగర్ మహాశక్తి దేవాల యం ఈనెల 11 వ తారీకు నుండి 20వ తారీకు వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు ఈ కార్యక్రమం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యవేక్షణలో ఏర్పాట్లు బ్రహ్మానంద కుమ్మరంగా సాగుతున్నాయి పది రోజులపాటు ప్రత్యేక పూజలు భవాని మాలాధారణ దాండియా వేడుకలు నిత్య అన్నదానం నిర్వహించనున్నారు ఉత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని మహా శక్తి దేవాలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## నియోజకవర్గ వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా దారా రమేష్ నియామకం

తెలంగాణ పత్రిక, దమ్మపేట, అక్టోబర్ 06



తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గ వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా దమ్మపేట గ్రామ పంచాయతీకి చెందిన 14వ వార్డు సభ్యులు దారా రమేష్ ను నియామకం చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు నక్క లక్ష్మీ ఆదేశాల మేరకు దారా రమేష్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని వార్డు మెంబర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని, వార్డు మెంబర్లు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంతో పాటు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఫోరం నాయకుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నా మీద నమ్మకంతో నన్ను అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించేందుకు సహకరించిన తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు నక్క లక్ష్మీ, వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్, ప్రతీ ఒక్క వార్డు సభ్యులకు దారా రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దమ్మపేట మండల ప్రజలు దారా రమేష్ కి అభినందనలు తెలియజేశారు.

**మృతుని కుటుంబానికి తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగారావు పల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం అందజేత**





కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామం కర్కాస్ తాండ వాస్తవ్యులు సభవాట్ రాములు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మృతి చెందారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు మాజీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో రాజేందర్, సంతోష్, అజయ్, హనుమంతు, దేవు, మరియు తదితరులు పాల్గొన్నారు .

## మృతురాలి కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక



ఆమనగల్లు: మండలానికి చెందిన లండం ఈదమ్మ గారు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం స్థానిక బీఆర్ఎస్ నాయకులు చలిచీ మల సతీష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతు రాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో లండం కృష్ణయ్య, లండం మల్లేష్, లండం కృష్ణ, లండం చింటూ, లండం శివ, లండం రామ్, పసుపుల కృష్ణ, జంతుక కుమార్, కిన్నెర శివ, ఏకుల కార్తీక్, సాంపూర్ గణేష్, జంతుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా నోముల రవీందర్

-గుడి కందుల శ్రీకాంత్ , బొజ్జ సాంబ, బోయిని కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నిక



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్, 6

పిఆర్టియు టిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులుగా రేగురి సుభాకర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుసునపు కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. వారితో పాటుగా మొగుళ్ళ పెల్లి మండలం నుండి జిల్లా శాఖలోకి జిల్లా ఉపాధ్యక్షులుగా నోముల రవీందర్ ని, గుడిగందుల శ్రీకాంత్ బొజ్జ సాంబయ్య బోయిన కుమారస్వామి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీ గడ్డం అనిల్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి పసునూటి రాము, మండల కార్యవర్గ సభ్యులు అందరూ కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలిపినారు. కార్యవర్గంలోకి మా మండలానికి ఎక్కువ ప్రాతినిధ్యం ఇచ్చినందుకు జిల్లా శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్త ఇస్సిపెట గ్రామంలో అంగన్వాడి 2 లో పోషన్ మాహు కార్యక్రమం



-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:( తెలంగాణ పత్రిక) అక్టోబర్, 6

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం కొత్త ఇసిపేట గ్రామంలో -2 అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ అరుణాదేవి అధ్వర్యంలో 9 వ పోషన్ మహు 'మన అంగన్వాడీ మన బాధ్యత ' అనే థీమ్ తో చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ముఖ్యంగా గర్భిణీలకు,బాలింతలకు మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది ,అన్ని రకాల పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని అంటే అన్నంతో తోపాటు చిరుధాన్యాలు, పప్పులో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయని, ఆకుకూరలు, కోడిగుడ్లు చేపలు తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. కోడిగుడ్లు చేపలు ముఖ్యం గా పిల్లలకు జంక్ ఫుడ్ ఇవ్వకూడదని, ఫోన్ లు చూపెట్టుకుంటు భోజనం తినపెట్టకూడదు మరియు సిబి ఈ లో భాగంగా కృష్ణ కౌశిక్ అనే అబ్బాయి కి అక్షరాభ్యాసం చేయించడం జరిగింది అంగన్వాడీ సెంటర్స్ లో ఇచ్చే భోజనం మెనూ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ స్వరూప, జ్యోతి, జమున, రోజా ఆయా గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# బీమాతో కుటుంబానికి ధీమా :సిఐ భరత్ సుమన్



పాలకుర్తి అక్టోబర్06(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం కరెంట్ షాక్ తో మృతి చెందిన పొర్ల మల్లయ్య మృతి చెందడంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు పొర్ల మల్లయ్య కుటుంబానికి ఆరు లక్షల 72 వేల చెక్కును సిఐ భరత్ సుమన్ చేతుల మీదుగా అందజేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బీమా తప్పనిసరిగా చేసుకోవాలి, బీమా ఉంటేనే కుటుంబానికి ధీమాగా ఉంటుందని సిఐ అన్నారు. దుబారా ఖర్చులు తగ్గించుకొని ప్రతి ఒక్కరు బీమా చేసుకుంటే, అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు, కుటుంబానికి బీమా భరోసా కల్పిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో, వరంగల్ బ్రాంచ్ మేనేజర్, వినయ్ గౌడ్ శ్రీరామ్ ఏజెంట్ గజ్జి రాజు, సర్పంచ్ చింతకింది అనిత తదితరులు పాల్గొన్నారు.

# యువత చేతిలోనే భారత దేశ భవిత






-భారత నవనిర్మాణంలో యువత పాత్ర కీలకం
-నషా ముక్త్ భారత్ భారీ ర్యాలీ
-గవర్నర్ ప్రతాప్ శుక్లా

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 06

నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో బాగంగా మెదక్ జిల్లాలో మంగళవారము గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పర్యటన చేసారు. మధ్యాహ్నం 2.30 గంటలకు మెదక్ ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కాంప్లెక్స్ కి చేరుకున్న గవర్నర్,జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్,ఎం పి రఘునందన్ రావు, స్థానిక ఎమ్ ఎల్ ఎ మైనంపల్లి రోహితరావు,కలెక్టర్ ప్రతిమా సింగ్ల తో కలిసి 2.40 గంటలకు నషా ముక్త్ భారత్ ర్యాలీ ప్రారంబించారు. అనంతరము గవర్నర్ ప్రతాప్ శుక్లా విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ మట్లాడుతూ యువత చేతిలోనే భారత దేశ భవిత ఉన్నది అన్నారు. భారత నవనిర్మాణంలో యువత పాత్ర కీలకం కావున యువత చేడు అలవాట్లు, దురలవాట్ల జోలికి పోకుండా వారు గట్టి ధ్రుడసంకల్పంతో ముందుకు సాగాలన్నారు. తద్వారా వారి వారి కుటుంబానికి మంచి పేరు తేవాలన్నారు. అనంతరము ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కాంప్లెక్స్‌లో మహిళా శక్తి స్టాళ్ల సందర్శన స్వయం సహాయక సంఘాలతో భేటీలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన రెడ్ క్రాస్ నూతన ప్రతినిధులతో సమావేశం లో ఎన్నికైనా వారికి శుభాభినందనలు తెలిపారు. రామాయంపేట చెరుకున్న గవర్నర్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆధ్వర్యంలో భారీ ప్లాంటేషన్ దేశంలోనే తొలిసారిగా జాతీయ రహదారి వెంట జీడిమామిడి మొక్కల పెంపకం కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపే లక్ష్యంగా రామాయంపేట - సిద్దిపేట మధ్య చీఎ-765ఏ+ వెంట 35 వేల మొక్కలు నాటే కార్యక్రమము ప్రారంబించారు. అమోఘ్ హోటల్ సమీపంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో ఎస్ పి శ్రీనివాసరావు,జాయింట్ కలెక్టర్ నగేష్,రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# ఉత్తమ ప్రిన్సిపాల్ గా తాళ్లపల్లి రాకేష్ గౌడ్

-జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అమరేష్ మరియు రాజ్ కుమార్ లకు ఘన సన్మానం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక): అక్టోబర్ 6

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల మోడల్ స్కూల్ కు అరుదైన గౌరవం దక్కింది. మొగుళ్లపల్లి మండల స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డుకు ఎంపికైన కొరికి శాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తాళ్లపల్లి రాకేష్ గౌడ్ మరియు ఉపాధ్యాయులు అమరేష్, రాజ్ కుమార్ లను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు. ప్రిన్సిపాల్ రాకేష్ గౌడ్ పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ పాఠశాలను ముందుకు తీసుకెళ్లడంలో విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాల విద్యా ప్రమాణాలను మెరుగుపరి చేందుకు ఆయన అందిస్తున్న నాయకత్వం అభినందనీయమన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకోవడం పాఠశాలకే గర్వకారణమని, ఆయన సేవలకు లభించిన ఈ గుర్తింపు మరింత స్ఫూర్తినిస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో ఈ సంవత్సరం ఇద్దరు ఉపాధ్యాయులు ఎం అమరేష్, బి రాజ్ కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికవ్వడంతో పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని ప్రిన్సిపాల్ తాళ్లపల్లి రాకేష్ గౌడ్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

# పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విస్తృతంగా నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక



మహబూబ్ నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు నియోజకవర్గాల వారిగా చేపడుతున్న పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సమావేశాల్లో భాగంగా ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని YRR కాంప్లెక్స్ లో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసిన కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం గారు పట్టభద్రుల ఓటర్ నమోదు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ....

మహబూబ్ నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైందని, నవంబర్ 1, 2023 లోపు గ్రాడ్యుయేషన్ పూర్తయిన పట్టభద్రులు ఈ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, మన కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో,మున్సిపల్ వార్డుల్లో గల పట్టభద్రులను గుర్తించి వెంటనే ఓటరు నమోదు చేయించాలన్నారు. BRS పార్టీ సానుభూతి పరుల ఓటు ఒక్కరికి కూడా వదలకుండా నమోదు చేయించాలని సూచించారు గతంలో ఓటు వేసిన వారు కూడా మరోమారు ఓటును నమోదు చేసుకోవాలి. ఎందుకంటే గత ఎన్నికల్లోని ఓటరు జాబితా పూర్తిగా రద్దవుతుందని, నూతనంగా ఓటరు నమోదు చేసుకున్న వారితో కలిపి నూతన ఓటరు జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేస్తుంది. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ,వార్డు స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రాడ్యుయేట్ ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరిస్తూ గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు తదితర మార్గాల ద్వారా కూడా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. యువత, ఉద్యోగులు, నిరుద్యోగ పట్టభద్రులు, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న పట్టభద్రులు, వివిధ వృత్తుల్లో ఉన్న గ్రాడ్యుయేట్లను ప్రత్యేకంగా సంప్రదించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్టా రామ్ రెడ్డి,కల్వకుర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కౌన్సిలర్లు,మాజీ వైస్ చైర్మన్ సాహెద్,రాములు నాయక్,కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ ప్రదీప్,మాజీ ఎంపీటీసీ సింగల్ విండో డైరెక్టర్ నాగుల నాయక్,సర్పంచులు యాదగిరి రెడ్డి,కృష్ణ,మాజీ కౌన్సిలర్లు తయార్, సైదులు,శ్రీను,మాజీ సర్పంచులు జంగయ్య, అంజి నాయక్,శంకర్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ వట్టేపు కిషోర్,ఉప సర్పంచ్ జంగయ్య,మాజీ ఉపసర్పంచ్లు నిరంజన్,నర్సింహా,మల్లేష్, సత్యనారాయణ, గోపాల్, చంద్రశేఖర్, శేఖర్, BRS పార్టీ నాయకులు,చంటి, రమేష్, శ్రీను,వెంకటయ్య,లచ్చిరాం, అశోక్,బర్కం గణేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో మీటర్ చార్జీల పెంపుపై హర్షం.. సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**మేడ్చల్ తెలంగాణా పత్రిక 6:**

మేడ్చల్ డివిజన్ 297 అంబేద్కర్ ఆటో స్టాండ్‌లో ఐఎన్టియుసి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు ఆటో డ్రైవర్లు పాలాభిషేకం నిర్వహించారు. ఆటో మీటర్ చార్జీలను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. కిలోమీటరుకు రూ.30 చొప్పున చార్జీ పెంపు నిర్ణయం తీసుకోవడంతో పాటు ఆటో డ్రైవంర్లకు నెలకు రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇవ్వడాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి నాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న






నిర్ణయాలు అభినందనీయమన్నారు. ఆటో డ్రైవర్లకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ప్రెసిడెంట్ ఎర్ర విజయరావు, జనరల్ సెక్రటరీ ఓం రాజ్, నర్సింగ్ రావు, ఇస్మాయిల్, ఉస్మాన్, నరేష్, ఖాన్ భాయ్, హర్షత్ తదితరులు పాల్గొన్నారు.

# 134 కోట్లతో రోళ్లవాగు ప్రాజెక్ట్ 90 శాతం పనులు బిఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయి

**-ఒక్క షట్టర్ ను మూడేళ్లుగా బిగించలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం**

**-0.25 టీఎంసీ కి కాకుండా 1 టీఎంసీ కి సరిపడే షట్టర్లు బిగించాలి**

**బీరుపూర్, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):**

బీర్పూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన జగిత్యాల మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ రైతు పండించిన పంటను అమ్ముకోవాలంటే ఇప్పుడు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అగ్రి స్టాక్ అంటూ కొత్త నిబంధనలు తీసుకురావడం రైతులను మరింత ఇబ్బందులకు గురి చేయడమేనని అన్నారు. రైతు పంట పండించాలా? లేక రిజిస్ట్రేషన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాలా అని ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుకు రైతుబంధు రైతుబీమా 24 గంటల ఉచిత విద్యుత్ సాగునీటి వసతులు పంటల



కొనుగోలు వంటి అనేక కార్యక్రమాలతో భరోసా కల్పించామని గుర్తు చేశారు. కేసీఆర్ రైతు ఖాతాలో డబ్బులు వేశారు. రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం కొత్త కొత్త కొర్రీలు పెట్టకుండా రైతులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం నేరుగా రైతు ఖాతాలోకి వచ్చింది. రైతు బీమా ద్వారా రైతు కుటుంబానికి భరోసా కల్పించారు. 24 గంటల ఉచిత విద్యుత్ అందించారు. సాగునీటి ప్రాజెక్టులతో ఎండిన భూములకు నీళ్లు తీసుకొచ్చారు. కెసిఆర్ 134 కోట్లు వెచ్చించి బిఆర్ఎస్ హయాంలోనే 90 శాతం పనులు పూర్తయ్యాయని చెబుతున్న రోళ్ళవాగు ప్రాజెక్టుకు గేట్లు పెట్టలేని పరిస్థితి ఎందుకు వచ్చిందని బీర్పూర్ రోళ్లవాగు ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. కేసీఆర్ హయాంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మిగిలిన పనులు పూర్తి చేసి గేట్లు ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల సుమన్ గౌడ్ మాజీ జడ్పీటీసీ కోల్ముల రమణ మాజీ ఎంపీపీ మసర్తి రమేష్ నాయకులు సుభాష్ మల్లారెడ్డి వీరేశం శ్రీను లక్మన్ అజిత్ రావు మల్లారెడ్డి మహేష్ వినోద్ సంజీవ్ సుధాకర్ భూమేష్ ప్రణయ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కప్పవాగు చెక్‌డ్యాం, ముసలమ్మ తోగు ప్రాంతాల్లో అధికారుల పరిశీలన

**-రైతుల సౌకర్యం, ముంపు నివారణకు చర్యలు**

**మంగపేట, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):**

రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ ధర్మ ఆధ్వర్యంలో అధికారులు మంగపేట మండలంలోని కప్పవాగు చెక్‌డ్యాం, ముసలమ్మ తోగు ప్రాంతాలను సోమవారం పరిశీలించారు. చీపురుదుబ్బ గ్రామంలోని కప్పవాగు చెక్‌డ్యాంను పరిశీలించిన అధికారులు రైతులకు ఉపయోగకరంగా ఉండేలా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించారు. పనులకు సంబంధించిన అంచనాలు, సాంకేతిక విధివిధానాలపై పరిశీలన చేశారు.అనంతరం రాజుపేట గ్రామంలోని ముసలమ్మ తోగు కారణంగా ముం పునకు గురవుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ముం పు నివారణకు అవసరమైన రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించిన అంచనాలు, సాంకేతిక విధివిధానాలను ఖరారు చేసే ప్రక్రియను చేపట్టారు. ఈ పరిశీలనలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్‌రావు, సీ.ఎస్. శంకరయ్య, డీఈ కే.వేణుగోపాల్‌రావు, ఏఈ శనేశ్కర్, శేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వల్లెపల్లి శివప్రసాద్, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ బండ జగన్మోహన్‌రెడ్డి, ఏటూరునాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ, బెనర్జీ, తుంబూరి రామ్‌రెడ్డి, యాలం రమేష్, వీర్ల రఘురామ్, గ్రామస్తులు మంకొిడి నాగేశ్వరరావు, తాటి శ్రీను, ఇర్ప సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజుపేటకు మహర్దశ.. రామచంద్రునిపేటలో రూ.3.27 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్

**-మంత్రి సీతక్క చొరవతో నిధుల మంజూరు**

**-స్థల పరిశీలన చేసిన రెవెన్యూ అధికారులు**

**మంగపేట, అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక):**

రాజుపేట కేంద్రంగా రామచంద్రునిపేట గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.3 కోట్ల 27 లక్షల నిధులను మంజూరు చేసింది. మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చొరవతో నిధులు మంజూరు కావడంతో రాజుపేటతో పాటు పరిసర గ్రామాల విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభించనుంది.సబ్‌స్టేషన్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించేందుకు స్థానిక తహసీల్దార్ తోట రవీందర్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు రామచంద్రునిపేటలో స్థల పరిశీలన చేపట్టారు. రెవెన్యూ



సర్వేయర్ సఫియా స్థలాన్ని సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, రామచంద్రునిపేట మాజీ ఉపసర్పంచ్ వెంగల బుచ్చిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు తుంబూరి రామ్‌రెడ్డి, గోనె శ్రీనివాస్‌రెడ్డి, యానాల రాధాకృష్ణరెడ్డి, అకుతోట వెంకన్న, సున్నం సమ్మయ్య, శ్యామ్ నరేశ్‌రెడ్డి, ఏలేటి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నూతన సబ్‌స్టేషన్ నిర్మాణంతో రాజుపేట కేంద్రంగా రామచంద్రునిపేటతో పాటు పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడటంతో పాటు తక్కువ వోల్టేజీ, విద్యుత్ అంతరాయాల సమస్యలు తగ్గనున్నాయని నాయకులు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

**-విద్యార్థులకు బూట్లు, బెల్టుల పంపిణీ"**

**నంగునూరు, అక్టోబరు 6(తెలంగాణ పత్రిక):**

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బలోపేతం చేయడంతో పాటు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి నరేశ్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మైసంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బూట్లు, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేశ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం అందరి బాధ్యత అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి, భవిష్యత్తులో




ప్రయోజకులుగా నిలవాలని ఆకాంక్షించారు. సొంత గ్రామంలోని పాఠశాలపై ఉన్న మమకారంతో గతంలో కూడా విద్యార్థుల అవసరాలను గుర్తించి ఎల్ఈడీ టీవీని అందించడంతో పాటు, ప్లేట్లు మరియు ఇతర బహుమతులను వివిధ సందర్భాల్లో అందించినట్లు నరేష్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు, విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలను తనవంతుగా అందిస్తానని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత కలిసి సహకరించడం ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన వాతావరణం కల్పించవచ్చని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఇలాంటి సహకారాలు ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, ఉప సర్పంచ్ కనకవ్వ మల్లేశ్, వార్డు సభ్యులు తేలురఘు, పెల్లి శిరీష, నాగరాజు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దిలీప్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేగండ్ర వెంకటరమణారెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:( తెలంగాణ పత్రిక) అక్టోబర్, 6**

డ్యూటీ ముగించుకుని హన్మకొండకు వెళ్తున్న క్రమంలో ఆరెపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వద్ద గతంలో గన్‌మెన్‌గా పనిచేసిన కానిస్టేబుల్ దిలీప్ తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని హాస్పిటల్ కి వెళ్ళి చూసి, ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, వారికీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులను కోరిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి . అనంతరం దిలీప్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనో ధైర్యం చెప్పారు.

## తిరుమల లో దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా 300 రూపాయల టికెట్లు విడుదల



**కరీంనగర్ జిల్లా అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్లోని తిరుమల తిరుపతి దేవస్థానం లో దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అక్టోబరు 12 13 14 18 19 20వ తేదీలకు సంబంధించిన 300 రూపాయల టికెట్లను టీటీడీ రేపు ఉదయం 10 గంటలకు విడుదల చేయనుంది తిరుమల తిరుపతి దేవస్థానానికి పోయేవారికి మంచి సదవకాశం ఈ టిక్కెట్లు ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని టీటీడీ వారు సూచించారు అక్టోబర్ 11 నుంచి 20 వ తేదీ వరకు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపి దర్శనాలు,వృద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్నారై, డిఫెన్స్, దర్శనాలను రద్దు చేసింది.

## తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక మండల కమిటీ ఎన్నిక



**పాలకుర్తి అక్టోబర్06(తెలంగాణ పత్రిక):**

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక పాలకుర్తి మండల కమిటీని జనగామ జిల్లా అడక్ కమిటీ సభ్యులు మూల ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా మల్లంపల్లి గ్రామ సర్పంచ్ పోసాల వెంకన్న పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల పాలకుర్తి మండల ఐక్యవేదిక మండల అధ్యక్షులుగా చెన్నూరు గ్రామానికి చెందిన ఎండి నాసర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా కుమార్ ని గన్ను కృష్ణమూర్తిని, కోశాధికారిగా ఆర్.శ్రీనివాస్ ని మండల గౌరవ అధ్యక్షులుగా ఆరూరి సోమయ్యని ,దండయ్యని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా ఎల్.రవి మాటూరి యాకయ్య, పొన్నం యాకయ్య సాంస్కృతిక విభాగం కారు పోతుల సోమయ్య , ఎల్లయ్య తొలి మలిదశ ఉద్యమకారులు పాల్గొనడం జరిగింది.

## నిషేధిత భూ సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ

**-ముధోల్ తహసిల్దార్ శ్రీలత**

**ముధోల్:06అక్టోబర్(తెలంగాణ పత్రిక)**




పెరల్స్ భూముల సమస్యలు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యల పై బుధవారం ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని ముధోల్ తహసిల్దార్ శ్రీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముధోల్ మండలంలోని రాంటెక్ 7న,వెంకటాపూర్ 8న, పీప్రి 9న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతుల అభ్యర్థనలు ఫిర్యాదులు స్వీకరణ కొరకు ఈ గ్రామ సభలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రైతుల వద్ద ఉన్న భూపత్రాలతో గ్రామసభలకు హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నిక సాధారణ ఎన్నికలకు సెమీఫైనల్స్

-ఎమ్మెల్సీ విజయంతో కాంగ్రెస్ ప్రభుత్వం చెంప చెల్లుమనించాలి
-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సలాలి సమాధానం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్, 6



రాష్ట్రంలో ఉద్యోగులు, నిరుద్యోగులు తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని, కాబట్టి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు ఒక నెల పాటు శ్రద్ధ వహించి, గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయించి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థిని గెలిపించేందుకు కష్టపడి పని చేయాలని గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు, తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూద నాచారి వీరాభిమాని సలాలి సమాధానం పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టభద్రులందరూ తాజాగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. పార్టీ శ్రేణులు గ్రామ, గ్రామాన పట్టభద్రులను కలసి ఓటు నమోదు చేయించాలన్నారు. ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికలకు సెమీఫైనల్స్ గా ఎమ్మెల్సీ ఎన్నికను తీసుకోవాలన్నారు. ప్రభుత్వంపై మేధావి వర్గంలో తీవ్రమైన అసంతృప్తి, వ్యతిరేకత ఉంది. కాబట్టే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఎమ్మెల్సీ విజయంతో ప్రభుత్వానికి చెంప చెల్లుమనించాలని గులాబీ శ్రేణులను కోరారు.

## ఇరిగేషన్ ఈఈ కేతావత్ నాగేశ్వర్ రావు మృతికి సంతాపం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 6:(తెలంగాణ పత్రిక):-

దామరచర్ల మండలం కేతావత్ తండాకు చెందిన ఇరిగేషన్ శాఖ ఈఈ కేతావత్ నాగేశ్వర్ రావు స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాడె మోసి తమ గౌరవాన్ని చాటుకున్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని కేతావత్ నాగేశ్వర్ రావు మృతికి సంతాపం తెలిపారు.

## మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం



నంగునూరు, అక్టోబర్ 6(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామానికి చెందిన బుద్ధి అయిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీ హరీశ్ రావు గారి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. అయిలయ్య కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యే హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన ఆదేశాల మేరకు నాయకులు మృతుడి కుటుంబ సభ్యులు, కుమారులు బుద్ధి చంద్రం, వెంకటేశంలను పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్, ఉపసర్పంచ్ తిప్పని శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రేణుక వేణుగోపాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రబాబు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళారపు తిరుపతి, కారు శ్రీనివాస్, జయ రాములు, కృష్ణమూర్తి, మాధవరెడ్డి, పరశు రాములు, వెంకటేశం, వార్డు సభ్యులు లోకటి సత్తయ్య, కర్రె సంపతి, నోముల రవీందర్, రంగు చింటూ, బన్నీ, గొల్ల సంఘం సభ్యులు బుద్ధి కొమురెల్లి, శ్రీను, పోశయ్య, నర్సింలు, రవీందర్ తదితరులు పాల్గొని మృతుడి కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

# ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడాలి

-అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు భద్రత కల్పించాలి
- పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు, అక్టోబరు6(తెలంగాణ పత్రిక):

ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడేలా నిర్ణయాలు ఉండాలని పీసీసీ కార్యదర్శి, సిద్దిపేట జిల్లా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. ఓటర్ల హక్కులకు సంబంధించిన అంశాల్లో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాతం పాటించాలని చెప్పారు. మంగళవారం మీడియాతో మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహార శైలిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాల్లో మార్పులు, తొలగింపులు, ఎన్నికల సంఘం నిర్ణయాల విధానం పై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాల నేపథ్యంలో యాదగిరి ఈ వ్యాఖ్యలు చేశారు.

### ఓటర్ల హక్కులను కాపాడాలి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని యాదగిరి అన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరు కూడా సరైన ప్రక్రియ లేకుండా ఓటర్ల జాబితా నుంచి తొలగించ వద్దని డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియలో పేర్ల తొలగింపు లేదా మార్పులపై అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత ఓటర్లకు సమాచారం అందించాలని అన్నారు. తమ అభ్యంతరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు



సంబంధించిన సమాచారాన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, పౌరులకు మరింత విస్తృతంగా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

### నిర్ణయాలపై స్పష్టత ఇవ్వాలి

ఎన్నికల సంఘంలో కీలక నిర్ణయాలు తీసుకునే విధానంపై జాతీయ స్థాయిలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో, సంస్థ నిర్ణయ ప్రక్రియపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని యాదగిరి పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్ణయాలు రాజ్యాంగ బద్ధమైన విధానాలకు అనుగుణంగా, అందరికీ సమానంగా వర్తించే విధంగా ఉండాలని కోరారు. ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఎలాంటి అనుమానాలు తలెత్తకుండా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో పాటు మొత్తం ఎన్నికల యంత్రాంగంపై ఉందన్నారు.

### రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా వ్యవహరించాలి

ఎన్నికల సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా కాకుండా రాజ్యాంగం, ఎన్నికల చట్టాలు, ఓటర్ల హక్కులను ప్రాతిపదికగా చేసుకుని నిర్ణయాలు తీసుకోవాలని దేవులపల్లి యాదగిరి అన్నారు. జ్ఞానేశ్ కుమార్ వ్యవహార శైలిపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలకు ఎన్నికల సంఘం సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు సమాధానాలు ఇవ్వడం ద్వారా ఎన్నికల వ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, సర్ ప్రక్రియలో తొలగించినట్లు పేర్కొంటున్న ఓట్లను పునరుద్ధరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు యాదగిరి తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు, అభ్యంతరాలపై ఎన్నికల సంఘం సమగ్రంగా స్పందించి ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేయాలని కోరారు.

### ప్రజాస్వామ్యంపై విశ్వాసమే ముఖ్యం

"ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతున్నాయనే విశ్వాసం ప్రతి పౌరుడిలో ఉండాలి. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా ఓటర్ల జాబితా నుంచి తొలగి పోకుండా చూడాలి. ఎన్నికల సంఘం తన నిర్ణయాల్లో పారదర్శకతను పాటించి ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాలి" అని దేవులపల్లి యాదగిరి అన్నారు. ఎన్నికల సంఘంపై వస్తున్న విమర్శలు, సర్ పై రాజకీయ పార్టీల అభ్యంతరాల నేపథ్యంలో ప్రజలకు పూర్తి సమాచారం అందించడం, నిర్ణయాల ప్రక్రియపై స్పష్టత ఇవ్వడం, అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు భద్రత కల్పించడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చిన సత్తయ్య, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ పాలెపు నర్సింలు గౌడ్, బస్వరాజు రాములు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు మ్యాక రజినీకాంత్, ఐలేని యాదగిరి గౌడ్, తిరుపతి, ఏజాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యక్కపేట పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది అక్టోబరు 06:




బయ్యక్కపేటలోని గిరిజన సంక్షేమ ప్రాథమికోన్నత పాఠశాల ను ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించి పాఠశాలలోని విద్యా పరిస్థితులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల నోట్‌బుక్స్, అభ్యసన స్థాయి, విద్యా ప్రగతిని పరిశీలించి, పాఠ్యాంశాలపై వారికి ఉన్న అవగాహనను తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, డార్మిటరీ తదితర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా పాఠశాల సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు తరగతి బోధన, విద్యార్థుల అభ్యసన ప్రగతి, హాజరు మరియు పాఠశాల నిర్వహణపై నిరంతరం దృష్టి పెట్టాలని పీఓ సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వార్డు సభ్యుడికి ఆర్థిక సాయం

-మానవత్వంతో ముందుకొచ్చిన వంగ రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రకాశ్ రెడ్డి
-"కష్టకాలంలో అండగా నిలిచిన చేయూత..
-అనారోగ్య బాధితుడికి రూ.15 వేల ఆర్థిక సాయం"

నంగునూరు, అక్టోబర్ 6(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు బత్తుల కనకయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న గ్రామ నాయకులు ఈ విషయాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి, కనకయ్య కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సాయాన్ని పంపించారు. అనారోగ్యంతో



ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ఈ సాయం కొంత ఊరటనిచ్చింది. గ్రామ మాజీ ఉపసర్పంచ్ అనుమడు ప్రకాశ్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి తన వంతుగా రూ. 5,000 ఆర్థిక సాయం అందించారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన వంగ రాజేశ్వర్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డిలకు బత్తుల కనకయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్లమల్యాల మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, మాజీ ఎంపీటీసీ ఓజల్, సంతోష్ నగర్ సర్పంచ్ సరోజినీ నాయక్, రంగు వెంకన్న, మంతూరి మల్లేశం, దండ్ల మల్లేశం, అమరేందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. కష్టకాలంలో అండగా నిలవడమే నిజమైన మానవత్వమని పలువురు పేర్కొన్నారు.

## అమృత్ స్కీమ్ పనులను పరిశీలించి... ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 6:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించె విదంగా , ప్రతి ఇంటికి 24గంటల పాటు నాణ్యమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేస్తున్న అమృత్ స్కీమ్ 2.0 పనులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్, ఎస్ సి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజ రెడ్డి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ద దేవులపల్లి వద్ద అమృత్ 2.0 పథకం కింద నిర్మిస్తున్న నూతన పంప్ హౌస్ మరియు నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులను పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి, పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువులోపు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలో





వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న 12 నూతన ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి, పట్టణ ప్రజలకు నిరంతరాయంగా 24 గంటల తాగునీటి సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణంలో తాగునీటి సమస్య గతంలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అమృత్ 2.0 పథకం పూర్తయిన అనంతరం పట్టణ ప్రజలకు నాణ్యమైన, నిరంతర తాగునీటి సరఫరా అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

**-మాతా-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి ,అక్టోబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లాలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మాతా-శిశు ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు 2026 వరకు శాఖ సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు పరీక్షల్లో 88 శాతం ప్రగతితో రాష్ట్రంలో రెండో స్థానం సాధించడం అభినందనీయమన్నారు. రక్తపోటు నియంత్రణలో 54 శాతం, మధుమేహ నియంత్రణలో 58 శాతం ప్రగతి నమోదైనట్లు తెలిపారు. ఈ-సంజీవని ద్వారా ఆగస్టు నెలలో 36,916 టెలి వైద్య సంప్రదింపులు నిర్వహించి రాష్ట్రంలో మూడో స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. జిల్లాలో సి-సెక్షన్ ప్రసవాల శాతం 67.5 శాతంగా ఉండటంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52.7 శాతం, ప్రైవేటు ఆసుపత్రుల్లో 87 శాతం సి-సెక్షన్లు జరుగుతున్నందున అనవసర శస్త్రచికిత్సలను నివారించేందుకు ప్రైవేటు ఆసుపత్రుల్లో తప్పనిసరిగా సి-సెక్షన్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రాథమిక సి-సెక్షన్ కేసుల్లో ప్రతి కేసుకు పార్టోగ్రామ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, అవసరమైన సందర్భాల్లో రెండో వైద్య అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. గర్భిణుల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లాలో గుర్తించిన 4,213 మంది అధిక ప్రమాద గర్భిణుల పై నిరంతర పర్యవేక్షణ, అనుసరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెద్దకొడప్గల్, బాన్సువాడ, కామారెడ్డి ప్రాంతాల్లో వెనుకబడిన ఆరోగ్య సూచికల మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా టీకా పొందని 5,451 మంది బాలికలకు పాఠశాలల వారీగా కార్యాచరణ రూపొందించి టీకాలు అందించాలని సూచించారు. డెంగ్యూ, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధుల నియంత్రణకు పంచాయతీరాజ్, పురపాలక శాఖలతో సమన్వయం చేసుకుని విస్తృతంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగేలా వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. వైద్య సేవలకు సంబంధించి ఏవైనా అవసరాలు, సమస్య లు లేదా అదనపు సమాచారం కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ)ను సంప్రది ంచాలని అధికారులు సూచించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట్, కామా రెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెం ట్ వెంకటేశ్వర్లు, బాన్సువాడ సూపరింటెం డెంట్ శ్రీనివాస్, బీడబ్ల్యూఓ వెంకటేశ్వర్లు, వైద్యులు, అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డిమున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులో ప్రతి నెల లక్షల రూపాయల పక్కదారి

**-బిజెపి కౌన్సిలర్ల ఆరోపణ**

కామారెడ్డి ,అక్టోబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో పని చేసే పారిశుధ్య కార్మికులకు చెల్లించే వేతనాలు అవకతవకలపై బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ లు మంగళవారంబీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం లో కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరీ శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణములో నూతన పాలక వర్గం ఏర్పాటు అయిన నాటి నుండి అభివృద్ధి మాట తరువాత కనీసం వార్డుల్లో పారిశుధ్య సమస్య తీర్చాలని గత 8నెలలుగా అన్ని పార్టీల కౌన్సిలర్ లు సర్వ సభ్య సమావేశాలలో విన్నవించుకున్న ఎలాంటి పురోగతి లేదని గత వారం ఉదయం హాజరు సమయంలో బీజేపీ కౌన్సిలర్ల బృందం ఉదయం వెళ్లగా అక్కడ పని చేసే సిబ్బందికి, హాజరు పట్టికలో వేసిన హాజరుకి సంబంధం లేదని , జీతాల చెల్లింపులో కూడా అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించే 35 గ్రూపులకు చెల్లించిన వేతనాల విషయంలో అనుమానంతో నేడు ఉదయం కార్మికులను వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని. మున్సిపల్ నుండి గ్రూపులకు చెల్లించిన వేతనానికి కార్మికులకు చెల్లించిన వేతనానికి చాలా తేడా ఉన్నదని అన్నారు. వేతనాలు చెల్లించే గ్రూపులో లేని వారికి చెక్ పవర్ ఉండటం, చెక్ పవర్ ఉన్న వారు చేతి వాటం చూపడం, వేతనాలు చెల్లించేటప్పుడు కోతలు విధించడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. పూర్తి స్థాయి శానిటేషన్ ఇన్స్పెక్టర్ లేకపోవడం వల్ల ఇంచార్జీల కారణంగా డబ్బులు అవకతవకలు జరుగుతున్నాయని, వాటర్ వర్క్స్ విభాగం, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది విత్తనాల విషయ ంలో కూడా అనేక అనుమానాలు ఉన్నాయని అన్నింటి విషయంలో విచారణ చేపట్టాలని కలెక్టర్, ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేస్తామని అన్నారు నిజాలు నిగ్గు తేలాల్సిన అవసరం ఉందని ప్రతి నెల లక్షల రూపాయలు దారి మళ్లుతున్నాయని, ప్రజా ధనం దుర్వినియోగం అయితే బీజేపీ చూస్తూ ఊరుకోదని అన్నారు.

# హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు

కామారెడ్డి, అక్టోబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా పరిసరాలలో గల పెద్ద హోటల్లో లోఎక్కడపడితే అక్కడ పేరుకుపోయిన బూజుకింద మురుగు, ఆహార పదార్థాలపై తిరుగుతున్న బొద్దింకలు, బల్లులు, కిచెన్ లో నెలకొన్న అపరిశుభ్రత పరిస్థితిని చూసి ఫుడ్ సేఫ్టీ అధికారులు షాక్ కు గురయ్యారు. మంగళవారంపది మందితో కూడిన ఫుడ్ సేఫ్టీ అధికారుల స్పెషల్ టీం హైదరాబాద్ నుంచి వచ్చి, మెదక్ జిల్లా రామాయంపేట నుంచి, కామారెడ్డి జిల్లా ముగింపు వరకు 44వ హైవేపై ఉన్న పెద్ద పెద్ద రెస్టారెంట్లలో మంగళవారం పెద్ద ఎత్తున దాడులు చేశారు. ఈ దాడుల్లో వీస్తూ పోయే విషయాలు బయట పడ్డాయి. కిచెన్ లో నెలకొన్న అపరిశుభ్రత, పాడైపోయిన ఫుడ్, కుళ్లిపోయిన ఆహార పదార్థాలు, ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన చికెన్, మటన్, చేపలు అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను చూసి ఫైర య్యారు.

**తెల్లవారుజామునే మద్యం అమ్మకాలు!**

ఏకంగా హైవే పక్కన ఉన్న ఒక హోటల్ ను కిచెన్ అధ్వానంగా ఉందని గుర్తించి భిక్కనూరు మండలంలోని హైవే పక్కన ఉన్న హోటల్ యజమానికి నోటీసులు అందజేసి, సీజ్ చేశారు. మరి కొన్ని హోటళ్లకు తీరు మార్చుకోవాలని నోటీసులు అందజేసి, నాణ్యమైన ఆహారాన్ని కస్టమర్లకు అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు తయారు చేసే గదులను నీటుగా ఉంచకపోవడం, కంపు వాసన రావడం, బొద్దింకలు బల్లులు, తిరుగుతున్నా యజమానులు పట్టించుకోవడం లేదన్న విషయాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. వివిధ హోటల్ల నుంచి కాలం చెల్లిన, ఉల్లి వెల్లుల్లి నిత్యావసర వస్తువుల శాంపిళ్లను సేకరించారు. రెస్టారెంట్లపై దాడులతో నిర్వాహకులు అయోమయానికి గురయ్యారు.

# క్రీడా ప్రతిభకు మాజీ ఎంపీటీసీ ప్రోత్సాహం

**-రూ. 10 వేల చేయూత!**

**-విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దిన పీఈటీ ప్రభాకర్‌కు ఘన సన్మానం**

పాపన్నపేట, అక్టోబర్ 06:(తెలంగాణ పత్రిక)



క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ మండల, ఉమ్మడి జిల్లా స్థాయికి తీసుకెళ్లిన కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్‌ను గ్రామ సర్పంచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల క్రీడా సామాగ్రి కొనుగోలుకు రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల నిర్వహించిన ఎస్జీఎఫ్ క్రీడల్లో పాఠశాల విద్యార్థులు వాలీబాల్, ఖోఖో విభాగాల్లో ప్రతిభ కనబరిచి మండల స్థాయితో పాటు ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను ఈ స్థాయికి తీర్చిదిద్దిన పీఈటీ ప్రభాకర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభాకర్ సార్ శిక్షణలో విద్యార్థులు ఎస్జీఎఫ్ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, ఇందుకు ఆయన కృషి అభినం దనీయమన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించ డం వల్ల విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్య ంతో పాటు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నా రు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యా యుల సహకారం కూడా ఎంతో కీలకమన్నారు. రానున్న రోజుల్లో కుర్తివాడ విద్యార్థులు జాతీయస్థా యిలోనూ రాణించేలా కృషి చేయాలని ఆకాంక్షిం చారు. సర్పంచ్ శ్రీధర్ మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులు క్రీడల్లో సాధిస్తున్న విజయాలు గ్రామా నికి గర్వకారణమన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివా స్ రావు, ఏఏపీ చైర్‌పర్సన్ సౌందర్య, ఉప సర్పంచ్ అనిల్, పాఠశాల సిబ్బంది, యువజన సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత జాబ్ మేలను సద్వినియోగం చేసుకోవాలి..

**- కలెక్టర్ రాహుల్ శర్మ..-**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) : అక్టోబర్ 6

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అక్టోబర్ 9న భూపాలపల్లిలోని పుష్ప గ్రాండ్ ప్రాంగణంలో భారీ ఉద్యోగ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 300లకు పైగా కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ మేళాకు వచ్చే గ్రామీణ యువత కోసం ఆర్టీఓ ఆధ్వర్యంలో ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు, మండలాల వారీగా నిరుద్యోగ యువతను గుర్తించి మేళాకు తరలించేలా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. పుష్ప గ్రాండ్, బీఐటీఎస్ స్కూల్స్ వద్ద రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఇంటర్వ్యూ హాళ్లు, నీడ, మంచినీరు, పారిశుధ్య సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రద్దీ నియంత్రణ, పార్కింగ్, భద్రతకు పోలీసు బందోబస్తు, నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువత విద్యార్హతల ధ్రువపత్రాలు, అవసరమైన సర్టిఫికెట్లతో అక్టోబర్ 9న సమయానికి హాజరై ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణానికి సిమెంట్ అందజేత



కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 6 తెలంగాణ పత్రిక

ఆమనగల్లు: ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15వ వార్డుకు చెందిన సముద్రాల యాదమ్మ, ఏలే లక్ష్మీల నూతన ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ బస్తాలను మంగళవారం వార్డు కౌన్సిలర్ ఎంగలి భాగ్యమ్మ రఘు అందజేశారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఇంటి నిర్మాణానికి సహకారం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఉప్పల వెంకటేష్ అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గంధం రామకృష్ణ ప్రథమ వర్ధంతి కి మొక్కలు నాటి విద్యార్థులకు పండ్ల పంపిణీ ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 6:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ నాయకుడు 14వ వార్డు మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం అవంతిపురంలోని బధిరుల పాఠ శాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గుండెపోటుతో ఆకస్మికంగా గ తేడాది మృతి చెందిన సహచర మిత్రుడి కోసం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లా డుతూ విద్యార్థుల సంక్షేమంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క రూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాల గూడ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ముదిరెడ్డి నర్సి రెడ్డి, పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# అర్హులైన దివ్యాంగులందరికీ సదరం పత్రాలు అందించాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక)

అర్హులైన దివ్యాంగులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సదరం ధ్రువీకరణ పత్రాల జారీపై సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటివరకు నిర్వహించిన శిబిరాలు, జారీ చేసిన సదరం సర్టిఫికెట్లు, పెండింగ్ సంఖ్య, తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సదరం శిబిరాలు నిర్వహించి, అర్హులకు పారదర్శకంగా సదరం పత్రాలు అందజేయాలన్నారు. దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను నిర్వహించాలన్నారు. సదరం శిబిరం వద్ద అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. వెయిటింగ్ లిస్టులో ఉన్న దివ్యాంగులకు శిబిరాల నిర్వహణ తేదీ, సమయం వివరాలు ముందుగానే అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల నిరీక్షణకు తెర ఇందిరమ్మ ఇంటి ఒరిజినల్ పట్టా అందజేసిన మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 6:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణం 6వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన పులిపలుపుల నాగలక్ష్మి భర్త శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి 2008లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ, ఇంతకాలం ఒరిజినల్ పట్టా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తమ సమస్య పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సహకారంతో 6వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య రాంబాబు ప్రత్యేక చొరవతో అధికారులతో సమన్వయం చేసి పట్టా మంజూరయ్యేలా కృషి చేశారు. ఎట్టకేలకు పట్టా అందడంతో రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు ఒరిజినల్ పట్టాను అందజేశారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న తమ సమస్యను పరిష్కరించిన నల్లమోతు భాస్కర్ రావు కి లబ్ధిదారురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో తెలంగాణ ఉద్యమ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, 28వ వార్డు కౌన్సిలర్ గంగుల బిక్షం యాదవ్, 16 వ వార్డు ఇంచార్జ్ మన్నెం శ్రీనివాస రెడ్డి, 25వ వార్డు నాయకులు పందిరి వేణు, 6 వ వార్డు బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు పులిపలుపుల శ్రీనివాస్ గౌడ్, 6వ వార్డు మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి బాణాసంచా దుకాణాలకు ఆహ్వానం కరీంనగర్ కమిషనర్



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

పావళి పండుగ పురస్కరించుకొని కరీంనగర్ కమిషన్ రేటు పరిధిలో తాత్కాలిక బాసంచా దుకాణాల ఏర్పాటుకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం దరఖాస్తులను ఆహ్వానించారు ఆసక్తి గల వ్యాపారాలు సంబంధిత ఎన్ఓసి పత్రాలతో ఈనెల 17 లోగా కరీంనగర్ కమిషనరేట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు

# రామేశ్వర పల్లి గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

-అతను కలెక్టర్ కు వినతి

కామారెడ్డి ,అక్టోబర్ 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా కేంద్రంలోని స్థానిక రెండో వార్డు డబుల్ బెడ్ రూమ్ వెనకాల రేణుక ఎల్లమ్మ కాలనీలో గత 20 సంవత్సరాలుగా నివాసము అంటున్నటు వంటి పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు పేదలకు కనీసం ఇల్లు కట్టుకోవడానికి సెంటు భూమి ఇవ్వకుండా ఈరోజు బంధాల ఎకరాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైతున్న గాని పట్టించుకోవడంలేదని పేదలకు మాత్రం గుడిసె కోసం బతకడానికి జీవనోపాధి లేక గత 20 సంవత్సరాలుగా ఇక్కడే ఉండి కూలిన అలీ పనులు చేసుకుంటున్నటువంటి పేదలకు ఇల్లు ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని అన్నారు వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఏదైతే 12 సంవత్సరాల పైబడి ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసు కుని ఉంటున్నటువంటి వాళ్లకి పట్టాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం సంతోషకరమైన వార్త అని అన్నారు ఇకనైనా ప్రభుత్వ అధికారులు నిరుపేదలు నివసిస్తున్న స్థలాల్లో పక్క ఇల్లు నిర్మించి పట్టాలు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో జబ్బర్ నాయక్ రాజయ్య స్వామి సత్యం సునీత అర్చన రాజమణి ఆత్మ రజిత కొమరవ్వ శోభ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ,పార్లమెంట్ చట్టసభల్లో బిసిలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్ల చట్టం చేయాలి

-రాపెల్లి శ్రీనివాస్ మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు

కామారెడ్డి, అక్టోబర్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ,పార్లమెంట్ చట్టసభల్లో బిసి సామాజిక వర్గాల కు 33 శాతం, ఎమ్మెల్యే, యంపి స్థానాల్లో రాజకీయ రిజర్వేషన్లు అమలుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం చేయాలని మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మంగళ వారం రాపెల్లి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ గత ఏడు దశబ్దాలుగా అసెంబ్లీ పార్లమెంట్ చట్టసభ ల్లో బిసి సామాజిక వర్గాలకు ఎమ్మెల్యే,యంపి స్థానాలకు రాజకీయ రిజర్వేషన్లు లేని కారణంగా రాజకీయంగా ఆర్థిక రంగాల్లో బిసిలకు అన్యాయం జరిగిందని గుర్తుచేశారు. బిసి సామాజిక వర్గాలకు చట్ట సభల్లో 33శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ అన్ని రాజకీయ పార్టీలు తీర్మాన్ని చేసి అసెంబ్లీ లో పార్లమెంటులో ప్రత్యేక చట్టం వచ్చేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు ముఖ్య మంత్రి కి ప్రధాన మంత్రి కి లేఖలు రాయాలని కోరారు. చట్ట సభల్లో బిసిలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ లో తీర్మానం చేసే విధంగా కృషి చేయలన్నారు. రానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశంలో బిసిలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్లను చ్టట సభలో అమలు అయ్యేవిధంగా ప్రత్యేక బిల్లు ను తీసుకువచ్చి ఆమోదించే విధంగా దేశం లోని బిసి ఎమ్మెల్యేలు అందరూ లోక్ సభ రాజ్యసభ యంపి లందరు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి కి కేంద్ర మంత్రి మండలి కి ప్రత్యేక లేఖలు రాయాలని విజ్ఞప్తి చేశారు. చట్ట సభల్లో బిసిలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు కోసం దేశంలోని బిసి నాయకులు,మేధావులు జర్నలిస్టులు,న్యాయవాదులు అన్ని కుల సంఘాల నాయకులందరు రిటైర్డ్ ఉద్యోగ నాయకులందరు బడుగు బలహీన వర్గాల ప్రజలందరిని, అన్నిరంగాలోని కార్మికులను రైతులను కలుపుకొని ఒక్కతాటిపైకి రావలసి అవసరం ఉందని మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్ విజ్ఞాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర ఉద్యమ నేత బింగిమోహన్, తెలంగాణ సామాజిక ఉద్యమం నేత అన్నందాస్ శంకర్, పద్మ శాలీ సంఘం యువ నాయకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి యోగా పోటీల్లో మెరిసిన తోపుచర్ల "నక్షత్ర"

మాడ్గులపల్లి//నల్గొండ//అక్టోబర్ 6:(తెలంగాణ పత్రిక):-



ఇటీవల నల్గొండ జిల్లా స్థాయిలో జరిగిన యోగా పోటీల్లో మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిను వల్లపుదాసు సైదులు-జానకి దంపతుల గారాలపట్టి వల్లపుదాసు నక్షత్ర అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. నల్లగొండలో జరిగిన ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన పోటీల్లో నక్షత్ర తన యోగాసనాలతో అందరినీ ఆకట్టుకుని ప్రథమ స్థానంలో నిలిచింది. యోగాసనాల్లో అనేక మెలకువలను ప్రదర్శించిన నక్షత్రకు బహుమతి ప్రధానోత్సవంతో పాటు నిర్వాహకులు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మిర్యాలగూడ మండలం అవంతీపురం గిరిజన సంక్షేమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నక్షత్ర విద్యతో పాటు క్రీడా, సాంస్కృతిక పోటీల్లో సైతం ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ యోగా పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, నక్షత్ర తల్లిదండ్రులు సైదులు హర్షం వ్యక్తం చేశారు. నక్షత్ర సాధించిన ఈ విజయంతో తమకు ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాస్థాయి యోగా పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన నక్షత్రను మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరు సుధా బాలు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ లతోపాటు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు అభినందించారు.

# సిద్దిపేట జిల్లా రెడ్డి జాగృతి ప్రధాన కార్యదర్శిగా జక్కి రెడ్డి సంపత్ రెడ్డి

-సంస్థ బలోపేతం, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తా

-జక్కిరెడ్డి సంపత్ రెడ్డి

నంగునూరు, అక్టోబర్ 6(తెలంగాణ పత్రిక):




సిద్దిపేట జిల్లా రెడ్డి జాగృతి ప్రధాన కార్యదర్శిగా నంగునూరు మండలం నాగరాజుపల్లికి చెందిన జక్కి రెడ్డి సంపత్ రెడ్డి నియమితులయ్యారు. రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా స్థాయిలో సంస్థను మరింత బలోపేతం చేయడం, సభ్యుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం వంటి బాధ్యతలను సంపత్ రెడ్డి నిర్వర్తించనున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా స్థాయి వరకు సంస్థ కార్యకలాపాలను విస్తరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

**సమాజ సంక్షేమానికి ప్రాధాన్యం**

ఈ సందర్భంగా జక్కిరెడ్డి సంపత్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి సిద్దిపేట జిల్లా రెడ్డి జాగృతి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను ఒక పదవిగా కాకుండా, సమాజానికి సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. రెడ్డి జాగృతి లక్ష్యాలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ సంస్థను జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో ఉన్న సభ్యులను సమన్వయం చేసుకుని, సంస్థ కార్యకలాపాలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని తెలిపారు.

**యువత, విద్యార్థుల అభివృద్ధికి కృషి**

సమాజ అభివృద్ధిలో విద్య, ఉపాధి, యువత ప్రగతి కీలకమని సంపత్ రెడ్డి పేర్కొన్నారు. యువతలో చైతన్యం తీసుకురావడంతో పాటు విద్యార్థులకు ప్రోత్సాహం అందించే కార్యక్రమాలతో పాటు ప్రతిభావంతులను గుర్తించి సత్కరించడం, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించడం వంటి సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో సభ్యులను భాగస్వామ్యం చేయడం, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు వంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

**సభ్యుల సమన్వయానికి ప్రాధాన్యం**

జిల్లాలో రెడ్డి జాగృతి కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు మండల, గ్రామ స్థాయి నాయకులు, సభ్యులతో నిరంతరం సమన్వయం చేసుకుంటామని సంపత్ రెడ్డి తెలిపారు. ప్రతి సభ్యుడి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమిష్టి నిర్ణయాలతో ముందుకు సాగుతామని చెప్పారు. సంస్థను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, సామాజిక బాధ్యతను పెంపొందించే విధంగా కార్యక్రమాలను రూపొందిస్తామని తెలిపారు. ఐక్యత, సేవాభావం, పరస్పర సహకారంతో సంస్థను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

**నాయకులు, కార్యకర్తల హర్షం**

జక్కిరెడ్డి సంపత్ రెడ్డిని సిద్దిపేట జిల్లా రెడ్డి జాగృతి ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై పలువురు నాయకులు, కార్యకర్తలు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నాగరాజుపల్లి గ్రామానికి చెందిన సంపత్ రెడ్డికి జిల్లా స్థాయిలో కీలక బాధ్యత లభించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

సంపత్ రెడ్డి నాయకత్వంలో రెడ్డి జాగృతి సిద్ధిపేట జిల్లాలో మరింత చురుగ్గా పనిచేస్తుందని, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తుందని నాయకులు ఆకాంక్షించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని అభినందించారు.

సంస్థ అభివృద్ధి, సభ్యుల ఐక్యత, సమాజ సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతానని సంపత్ రెడ్డి ప్రకటించడంతో ఆయన నియామకం పట్ల రెడ్డి జాగృతి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోంది

-ఫిరంగి రాజేశ్వరరావు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి, అక్టోబర్6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 18 సంవత్సరాలు నిండిన వయోజనులైన మనకు అప్పుడే ఓటు హక్కును పొందేటట్లు రాజ్యాంగంలో పొందుపరిచారు,దేశ పరిపాలన వ్యవస్థ కొనసాగుటకు వజ్రాయుధం లాంటి ఈ ఓటుతో ఎన్నికైన ప్రజాప్రతినిధుల ద్వారానే పరిపాలించ బడుతుంది, ఇంతటి గొప్ప అమూల్యమైన ఓటును దుర్వినియోగం పర్చకుండా నీతి నిజాయితీతో ఉపయోగించవలసిన బాధ్యత మనకు,మన ఓటుకు కల్పించాడు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఫిరంగి రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఓటు దుర్వినియోగం ఇంత గొప్ప శక్తి కలిగిన ఓటును మన స్వార్థ ఆలోచనలతో స్వాలాభాపేక్షతో ఓటుకు వెల కట్టుతు అమ్ముకుంటున్నారు, దీనివలన దేశ పరిపాలనలో మేధావులు ఇబ్బంది పడుతూ,అనర్హులు, ధనవంతులు, అవగాహన లేని, అవినీతి పరులు, ఫ్యాక్షనిస్టులు ఎన్నికల్లో ఎన్నికై అభివృద్ధి సంక్షేమ పరిపాలన దేశ భవిష్యత్ అగమ్యగోచరంగా మారిపోయే ప్రమాదం ఉన్నది . ఓటును ఉపయోగించే విధానం 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో ఓటును మనం వేసే ముందు



అభ్యర్థులను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిపాలన వ్యవస్థ పై అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు,ప్రజల అవసరాల పరిస్థితితుల పై అవగాహన, ఓపిక,మాటకు కట్టుబడి నిలబెట్టుకొనే నిబద్ధతతో కలిగి ఉన్న అభ్యర్థులను ఎన్నుకున్నట్లైతే ప్రజలు నిత్యం ముదుపూలు ఆరు కాయలుగా సుఖ సంతోషాలతో పరిపాలన వ్యవస్థ వర్ధిల్లుతుంది, ఎన్యూమరేషన్ -సర్ఎన్యూమరేషన్ పామ్స్ ద్వారా గ్రామ స్థాయి నుండి బిఎల్ఎ మరియు బి ఎల్ ఓ లచే ఇంటింటికి వెళ్లి ఓటరు గురించి ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారంగా పామ్స్ పూర్తి చేసి EC ఇచ్చిన గడువులోగా సమర్పించడం జరిగింది, అయినప్పటికీ మళ్ళీ ఓటరు లిస్టులో,ఆధార్ కార్డుల్లో, దరఖాస్తుల్లో ఎలాంటి తప్పిదాలు,స్పెల్లింగ్ ల్లో తప్పులు ఉంటే అట్టి ఓటర్లకు నోటీసులు ఇవ్వడం జరిగింది,తగిన ఆధారాలు చూపనివి,రెండు చోట్ల ఉన్న ఓట్లు తీసివేయడం జరుగుతున్నదని చెప్పుతున్నారు, కానీ రాష్ట్ర రాజకీయ పార్టీలు మాత్రం కేంద్రంలో ఉన్న రాజకీయ పార్టీ ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ తో కుమ్మక్కై కొన్ని రాష్ట్రాల ఆయా రాజకీయ పార్టీల ఆధీనంలో పరిపాలించబడుతున్న రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వంకు అనుకూలంగా లేని ఓట్లను తొలగించి అక్కడ అధికారంలోకి రావడానికి ఈ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ తో కలిసి ఓటు చోరీకి పాల్పడుతున్నారని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆరోపిస్తున్నాయి, నాల్గో సారి కేంద్రంలో ప్రభుత్వంను ఏర్పాటు చేయాలని బిజెపి ప్రయత్నిస్తుంటే, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ, మమతాబెనర్జీ, ఇతర రాజకీయ పార్టీ లు, మరోవైపు మొన్ననే కేంద్ర విద్యా శాఖ మంత్రిని రాజీనామా చేయించిన జనతా కక్రోచ్ పార్టీ దేశ యువతతో కలిసి ఈసీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్నారు. ఈ సంఘటనల పై గ్రామీణ స్థాయి నుండి ప్రజల్లో అవగాహన తెచ్చుకోని మన ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంది.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

-నిజమైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

-ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (తెలంగాణ పత్రిక)





అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, నిజమైన అర్హులకే ప్రభుత్వ ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు. మంగళవారం ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికే అందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులను ఎంపిక చేసే ముందు క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో పరిశీలన నిర్వహించి, అర్హతలను నిర్ధారించిన తర్వాతే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని, నిర్మాణ పనులు వేగంగా జరిగేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత సమస్యలను పరిశీలించి, అర్హత మేరకు పరిష్కరించాలని అన్నారు. మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందే ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకత పాటించాలని అన్నారు. ముఖ్యంగా స్థానిక గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని, అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, డీవైఎస్‌వో శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్లు సుజాత, ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీవో రాధా రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటును కాపాడుదాం

-ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం

-డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

కామారెడ్డి,అక్టోబర్6,(తెలంగాణపత్రికజిల్లా ప్రతినిధి)

అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఓటు హక్కును కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, రాజ్యాంగ విలువలను బలోపేతం చేసేందుకు ఎల్లారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వుడ్ బచావో దేశ్ బచావో ప్రజాస్వామ్య పరిరక్షణ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీకి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ నాయకత్వం వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించిన అనంతరం కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీగా ర్యాలీగా ముందుకు సాగారు.

**ఓటు హక్కు పరిరక్షణ -- ప్రజాస్వామ్య బలోపేతమే లక్ష్యం**

ర్యాలీలో ఓటర్ల జాబితాలో పారదర్శకత, ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసం, ఎన్నికల సంఘం స్వతంత్రత, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ర్యాలీ అనంతరం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 326ను బహిరంగంగా చదివి, సార్వత్రిక వయోజన ఓటుహక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు.




"ప్రతి అర్హుడి ఓటు -- ప్రజాస్వామ్యానికి బలం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

**భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు**

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు, సెల్స్, డిపార్ట్‌మెంట్ల ప్రతినిధులు, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**దిష్టిబొమ్మ దహనంతో నిరసన**

ర్యాలీ ముగింపు సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించిన అనంతరం, కార్యక్రమంలో భాగంగా జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఓటు హక్కును కాపాడటం, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను కాపాడటం, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం, ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## మొగుళ్లపల్లి లో సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఈడూపు కాగితం సినిమా షూటింగ్..

-బిత్తిరి సత్తిని శాలువాతో సన్మానించిన జోరుక సదయ్య..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 6

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవస్థానం వద్ద ఇడుపు కాగితం సినిమా షూటింగ్ నడుస్తుంది అందులో భాగంగా రవికుమార్ అలియాస్ (బిత్తిరి సత్తి ) సినిమాలో నటిస్తున్నారు . అయన ముదిరాజ్ ముద్దుబిడ్డ బిత్తిరి సత్తి కి ముదిరాజు కులస్తులు పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య( మాజీ జెడ్పీటిసి ) భూపాలపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ దేవునూరి కుమార్ మొగుళ్ళపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఎల్ఎండీ తిమ్మాపూర్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్--19 సెలక్షన్ ట్రయల్స్







తెలంగాణ పత్రిక కరీంనగర్ అక్టోబర్ 6, 2026:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్--19 జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో రగ్బీ, ఫుట్‌బాల్, సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ క్రీడాంశాల్లో బాలురు, బాలికలకు జిల్లా స్థాయి సెలక్షన్ ట్రయల్స్‌ను శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, ఎల్ఎండీ తిమ్మాపూర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని సెలక్షన్ ట్రయల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి బన్సీలాల్ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరిస్తూ నిరంతరం సాధన చేయాలని సూచించారు. క్రీడాకారులు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు విద్యకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ సెలక్షన్ ట్రయల్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు బన్సీలాల్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీలు సుష్మ, సరిత, ప్రసాద్, భగత్, రాజశేఖర్, అశోక్, సుమన్, రామకృష్ణ, రవీందర్, సతీష్, నిరంజన్, శ్రీకాంత్, దానియల్, బానోత్ రాజు, శైలజ, శ్రీవిద్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ దీక్షలో ఉన్న వ్యక్తిపై దాడి.. బంజారా సంఘాలు ఎందుకు మౌనం

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 6 :

సంత్ సేవాలాల్ మహారాజ్‌ను ఆరాధ్యదైవంగా భావించే బంజారా సమాజంలో దీక్ష, ఆచార సంప్రదాయాలకు ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉందని గిరిజన విద్యార్థి సంఘం, గిరిజన సంక్షేమ సంఘం అందోల్ నియోజకవర్గ అధ్యక్షులు రాథోడ్ నెహ్రూ నాయక్ అన్నారు. సేవాలాల్ మహారాజ్ దీక్షలో భాగంగా మాల ధరించి ఉన్న వ్యక్తిపై ఓ వ్యక్తి చేయి చేసుకున్న ఘటనపై రాథోడ్ నెహ్రూ నాయక్ తీవ్రంగా ఖండించారు. దీక్షలో ఉన్న వ్యక్తిపై దాడి చేయడం బాధాకరమైన విషయమని, ఇలాంటి ఘటనలు బంజారా సమాజం మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న నకిలీ ఏజెంట్లు కేంద్రం హెచ్చరికలు బేఖాతరు..!



తెలుగు రాష్ట్రాల్లో నకిలీ ఏజెంట్లు అధికంగా తయారవుతున్నారు. దేశంలోనే అత్యధికంగా ఏపీ నుంచే ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి. అధికారికంగా తెలంగాణలో 104 మందికే లైసెన్సులు జారీ చేశారు.అధిక వేతనం, మంచి స్థిరమైన ఉపాధిపై ఆశతో విదేశాలకు వెళ్లాలనుకునే వారిని నకిలీ ఏజెంట్లు మోసగిస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో ఇలాంటి బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. గతంలో అయితే కేవలం గల్ఫ్? దేశాలకు వెళ్లేవారు మాత్రమే మోసాల బారిన పడగా ఇటీవల రష్యా, ఆర్మేనియా, సెర్బియా, గ్రీస్?, ఇటలీ, లూథియానా, జర్మనీ, ఆస్ట్రేలియా, లావోస్?, మాల్టా, మయన్మార్?, కాంబోడియా, సింగపూర్?, ఇండోనేషియా, థాయిలాండ్? దేశాలకు పంపుతామంటూ ఏజెంట్లు మోసగిస్తున్నారు. పలువురిని సైబర్? నేరాల్లోనూ ఇరికిస్తున్నారు. 2023–25 మధ్య కాలంలో విదేశీ ఉద్యోగాల పేరిట మోసగించారంటూ ఏపీ నుంచి 1495 తెలంగాణ నుంచి 339 ఫిర్యాదులు అందాయని, దేశంలోనే అత్యధిక ఫిర్యాదులు 38 శాతం ఏపి నుంచి టీజీ 4వ స్థానంలో ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇటీవల పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. ఇలా జాబ్? పేరుతో డబ్బులు వసూలు చేయడం, చెప్పిన ఉద్యోగానికి బదులు వేరే పని, సమయానికి జీతాలు చెల్లించకపోవడం, పాస్?పోర్టులు లాక్కోవడం, తప్పుడు ఉద్యోగ ఒప్పందాలు, నకిలీ వీసాలు, విజిటింగ్? వీసా, నకిలీ ఆఫర్? లెటర్లపై పంపడం, విదేశాలకు చేర్చాక ఇబ్బందుల్లోకి తోసేయడం వంటి ఘటనలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నట్లు బాధితుల నుంచి ఫిర్యాదులు పెరుగుతున్నాయి.

**వేల సంఖ్యలో నకిలీ ఏజెంట్లు**

తెలంగాణలో లైసెన్సు కలిగిన ఏజెంట్లు కేవలం 104 మంది మాత్రమే ఉన్నారు. హైదరాబాద్?, రంగారెడ్డి, కరీంనగర్?, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్?, కామారెడ్డి, నిర్మల్?, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ప్రధాన ఆఫీస్?లతో సహా అనుబంధ కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నారు. అన్నీ కలిపి 150లోపు వరకుంటాయి. నకిలీ ఏజెంట్లు మాత్రం వేల సంఖ్యలో ఉన్నారు. 2026లో సీబీఐ ఒక అంతర్జాతీయ నెట్వర్క్పై దర్యాప్తు చేసే క్రమంలో విదేశీ ఉద్యోగాల పేరిట ఇండియన్స్ మయన్మార్ , కాంబోడియా వంటి దేశల్లోని సైబర్ నేరాల అడ్డాలకు తరలిస్తున్నట్టుగా తేల్చింది. విదేశీ ఉద్యోగాల పేరిట మోసపోయినట్లు గుర్తిస్తే బాధితులు సంబంధిత రిక్రూటింగ్? ఏజెంట్?పై ఆన్?లైన్?లో ఈ మైగ్రేట్? వెబ్?సైట్?లో ఫిర్యాదు చేయవచ్చు. 1800–11–3090 హెల్ప్?లైన్? ద్వారా విదేశీ ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం, సహాయ, ఫిర్యాదులపై మార్గనిర్దేశనం పొందవచ్చు. గుర్తింపు లేని ఏజెంట్?లపై సంబంధిత పోలీస్? స్టేషన్లలో ఫిర్యాదు చేయచ్చు” – విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

**లైసెన్స్? లేని సంస్థలు మూసివేయాలి**

విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయని, సైబర్? మోసాల కేంద్రాల్లో బందీలుగా చేసే ఘటనలు పెరుగుతున్నాయని కేంద్ర హోం శాఖ వారం కిందట రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను హెచ్చరించింది. విదేశాంగ శాఖ పరిధిలోని వలసదారుల విభాగం నుంచి సరైన లైసెన్స్? లేకుండా పనిచేసే ఏజెన్సీలను, చట్టవిరుద్ధమైన మార్గాల్లో విదేశాలకు పంపించే సంస్థలను తక్షణమే మూసివేయాలని సూచించింది. అయినా ఈ దిశగా యు ఎలాంటి చర్యలు లేవు.

**రోడ్? సెక్షన్?లో బాధితుడి నరకయాతన**

ఒమన్?లో మున్సిపాలిటీ ఉద్యోగం, ఆకర్షణీయమైన జీతమంటూ నిర్మల్? జిల్లా ఖానాపూర్?కు చెందిన బోర్వంతుల నగేశ్?కు జగిత్యాలకు చెందిన ఏజెంట్? ఆశ చూపాడు. కమీషన్? తీసుకునీ మరీ పంపాడు. అక్కడి అధికారులు మున్సిపాలిటీలో కాకుండా రోడ్? సెక్షన్?లో పని చేయిస్తూ నరకం చూపిస్తున్నారని ఇటీవల బాధితుడు సెల్ఫీ వీడియో పంపాడు. తనలాగే జగిత్యాలకు చెందిన వందల సంఖ్యలో బాధితులు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఒమన్?లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాపాడాలంటూ వేడుకున్నాడు. మరో ఘటనలో ఒమన్? నుంచి తిరిగి వచ్చిన వారిలో కొందరు జగిత్యాల ఎస్పీకి ఏజెంట్?పై ఫిర్యాదు చేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**-అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.. హెల్త్ కార్డులు మంజూరు చేయాలి**
**-అక్రిడిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని**
**తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు:06 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్, జనరల్ సెక్రటరీ బత్తుల గణేష్, రాష్ట్ర నిర్వాహకులు బుంగ చాందిని ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు.

**నూతన కమిటీ ఎన్నిక**

జిల్లా అధ్యక్షుడిగా.చింతపండు నరసయ్య, ఉపాధ్యక్షుడిగా కే.నరసయ్య, గిరి ప్రసాద్, కోశాధికారిగా అంకం శ్రీనివాస్, సంయుక్త కోశాధికారిగా ఏ. రామచందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏ. సతీష్, సంయుక్త కార్యదర్శిగా వి. గిరిప్రసాద్ ఎన్నిక య్యారు. సంయుక్త ప్రచార కార్యదర్శులుగా ఎం.డి. రిజ్వాన్, బర్కుంట మహేందర్, సలహాదారులుగా ఎం. ప్రవీణ్, పి. దినేష్, కే. మహేష్ ఎంపిక య్యారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.సమస్యలను



పరిష్కరించాలి. రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కోరారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే నివేశన స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకూ ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు. అలాగే అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పెండింగ్లో ఉన్న అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలని జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణలో యువత పాత్రపై వ్యాసరచన పోటీలు

కామారెడ్డి ,అక్టోబర్ 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బేసిక్ వద్ద గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో మంగళవారం హెచ్ఐవీ/ఎయిడ్స్పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. యువతలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడం, హెచ్ఐవీ వ్యాప్తి నివారణలో యువత పాత్రను వివరించడం లక్ష్యంగా “హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణలో యువత పాత్ర”అనే అంశంపై వ్యాసరచన పోటీని తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్లోని సామాజిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగ కామారెడ్డి జిల్లా సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సౌత్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ డా. రాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే సామాజిక శాస్త్ర విభాగాధిపతి డా. అంజయ్య , భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా. మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. రాజేశ్వరి వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణలో విద్యార్థులు, యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు. యువత సమాజంలో మార్పుకు ప్రధాన శక్తిగా



నిలుస్తుందని, సరైన అవగాహన, శాస్త్రీయ దృక్పథం మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తన ద్వారా హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టడంలో వారు ముఖ్యమైన పాత్ర పోషించగలరని తెలిపారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష, అపోహలు , సామాజిక ముద్ర తొలగించడానికి యువత ముందుకు రావాలని సూచించారు. డా. అంజయ్య విభాగాధిపతి మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ కేవలం వైద్య రంగానికి సంబంధించిన అంశం మాత్రమే కాదని, ఇది సామాజిక బాధ్యతతో కూడిన అంశమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతలో ఆరోగ్య అవగాహన, జీవన నైపుణ్యాలు, సురక్షితమైన ప్రవర్తన, సరైన సమాచారం మరియు బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత తమ సహచరులు, కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని ఇతర వర్గాలకు హెచ్ఐవీ వ్యాప్తి మార్గాలు, నివారణ పద్ధతులు, పరీక్షలు , చికిత్సకు సంబంధించిన సరైన సమాచారాన్ని అందించడం ద్వారా “అవగాహన కల్పించే దూతలు”గా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తులను వివక్షకు గురిచేయకుండా గౌరవం, మానవత్వం మరియు సమానత్వంతో చూడాలని అన్నారు. డా. మోహన్ బాబు, విభాగాధిపతి, భౌతిక శాస్త్ర విభాగం మాట్లాడుతూ, విద్యార్థులు ఇటువంటి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. శాస్త్రీయ ఆధారాలపై ఆధారపడిన సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా అపోహలను తొలగించవచ్చని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలో సౌత్ క్యాంపస్లోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. “హెచ్ఐవీ/ ఎయిడ్స్ నివారణలో యువత పాత్ర” అనే అంశంపై విద్యార్థులు తమ ఆలోచనలు, అవగాహన సామాజిక బాధ్యతను వ్యాసాల ద్వారా వ్యక్తపరిచారు. పోటీలో విజేతలకు మొదటి బహుమతి 1,000/–, రెండవ బహుమతి 500/–, మూడవ బహుమతి 250/– నగదు బహుమతులను అందజేయనున్నారు.

# సిరిసిల్ల గడ్డపై కేటీఆర్ చెరగని ముద్ర..!

**సిరిసిల్ల నుంచే ఈ రాష్ట్ర రాజకీయ చక్రం తిరగాలని ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు**

**ఐదు వరుస విజయాలతో నాయకత్వానికి నీరాజనం.. నియోజకవర్గంలో వెల్లువెత్తుతున్న ఆకాంక్ష**





తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ ప్రత్యేక కథనం:

సిరిసిల్ల అంటే కేవలం ఒక నియోజకవర్గం మాత్రమే కాదు.. తెలంగాణ రాజకీయ దిశను, దశను నిర్దేశించే శక్తివంతమైన రాజకీయ వేదిక. కే. తారక రామారావు (కేటీఆర్) రూపంలో ఒక అరుదైన దూరదృష్టి కలిగిన నాయకుడిని పొందిన సిరిసిల్ల గడ్డ, ఈ రోజు రాష్ట్ర రాజకీయాల్లోనే అత్యంత కీలకమైన స్థానాన్ని దక్కించుకుంది. 2009లో ప్రారంభమైన ఆయన పయనం.. 2010 ఉపఎన్నికతో పాటు 2014, 2018, 2023 ఎన్నికల్లో నమోదు చేసిన ఐదు వరుస ఘన విజయాలతో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ విజయం వెనుక సిరిసిల్ల ప్రజలకు ఆయనపై ఉన్న అపారమైన నమ్మకం, అభిమానం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం సిరిసిల్ల ప్రజల్లో ఒకటే బలమైన ఆకాంక్ష వినిపిస్తోంది. తమ నియోజకవర్గం కేవలం ప్రాంతీయ అభివృద్ధికి మాత్రమే పరిమితం కాకూడదని, సిరిసిల్ల గడ్డ నుంచే ఈ రాష్ట్ర రాజకీయ చక్రం తిరగాలని ప్రజలు మనస్ఫూర్తిగా ఆశిస్తున్నారు. సమర్థవంతమైన పాలనా అనుభవం, గ్లోబల్ విజన్, క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న కేటీఆర్ రాష్ట్ర రాజకీయ నాయకత్వానికి అన్ని విధాలా అర్హులని స్థానిక ప్రజలు, మేధావులు బలంగా విశ్వసిస్తున్నారు. ఒకప్పుడు చేనేత కార్మికుల ఆకలి కేకలతో సంక్షోభంలో కూరుకుపోయిన సిరిసిల్లను నేడు అభివృద్ధికి రోల్ మోడల్గా మార్చిన ఘనత కేటీఆర్కే దక్కుతుంది. నేతన్నలకు భరోసానిస్తూ బతుకమ్మ చీరల ఆర్డర్లు, ఉపాధి పథకాలు తెచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. దాంతో పాటు మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ, అపెరల్ పార్క్, సాగు–తాగునీటి ప్రాజెక్టులతో సిరిసిల్ల రూపురేఖలను పూర్తిగా మార్చివేశారు. తమ కష్టాల్లో తోడుగా నిలిచి, ఊరి స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు సిరిసిల్ల పేరును సగర్వంగా నిలబెట్టిన నాయకుడు రాష్ట్రస్థాయిలో మరింత కీలక పాత్ర పోషించాలని స్థానికులు గట్టిగా కోరుకుంటున్నారు. సిరిసిల్ల అభివృద్ధి సాధానికి కేటీఆర్ వేసిన పునాది అత్యంత బలమైనది. ఐదు ఎన్నికల్లో ఆయనకు లభించిన ప్రజాదరణే దీనికి సజీవ సాక్ష్యం. మారుతున్న రాజకీయ పరిణామాల్లో సిరిసిల్ల ప్రజల అండదండలతో, ఈ గడ్డ నుంచే కేటీఆర్ రాష్ట్ర రాజకీయాలను నడిపించే శక్తిగా మరింత ఎదిగి తీరతారని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143